File Copy
Dept. of Information and Public Relations, A.P.

స్థాపితము 1926 రిజిస్టర్ నెం. 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి, ఎం.ఏ

101926

సంపుటి 16 సంచిక 337 • హైదరాబాదు 24—12—1963 మంగళవారం • 4 పేజీలు 7 నయాపైసలు

పాకిస్తాన్ పట్ల ఖచ్చితంగా వ్యవహరించాలి

న్యూఢిల్లీ, డిసెంబరు 23

భారత ప్రభుత్వం పాకిస్తాన్ పట్ల ఖచ్చితమైన విధానాన్ని అనుసరించాలని బలహీనముగా వ్యవహరించ గూడదని హిందూ మహాసభ అధ్యక్షులు వి. జి. దేశ్‌పాండే నేడు కోరారు.

ఒక ప్రకటనలో వీరు, తూర్పుపాకిస్తాన్‌లో జరుగుతున్న సంఘటనల పట్ల భారత ప్రభుత్వం ముభావంగా ఉన్నదని తగిన ప్రతీకార చర్యల తీసుకొనడం లేదని అందువల్ల దేశంలో అసంతృప్తి భయలు దేరుతున్నదని పేర్కొన్నారు.

నిజామాబాదులో వ్యాపారవర్గాల హర్తాళ్

హైదరాబాద్, డిసె 23: నిజామాబాద్ గాంధిగంజ్‌లో ఈనెల 19 నుండి వ్యాపారం ఆపివేయబడినదని బియ్యంమిల్లులు గూడా నిజామాబాదులో ఆనాటినుండి పనిచేయడం లేదని తహసిల్దారు పోలీసు పార్టీతో మిల్లుపై బియ్యం నిల్వలు యి దాడి చేయడమే యిందుకు కారణమని ఒకవర్తమానం అందింది. వర్తకులు తమవద్దగల బియ్యం నిల్వలలో 40 శాతం జిల్లా అధికారులకు అప్పగించిన వారికి రు. 10 లక్షలు నష్టం రాగలదని అనధికార వర్గాలు తెలుపుతున్నాయి.

ఈ నెల 22 న ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి హైదరాబాద్‌లో గ్లయిడరు ప్రోమ్‌కు ప్రారంభోత్సవం చేశారు.

దేశంలో 'శాస్త్రీయ భావన' అంతగా వ్యాప్తి చెందలేదు

ఆంధ్రప్రదేశ్ సైన్స్ అకాడమీకి ప్రారంభోత్సవం చేస్తూ ప్రొఫెసర్ హుమాయూన్ కబీర్ వెల్లడి

హైదరాబాద్, డిసెంబర్ 23

విశ్వ వ్యాప్తంగా గత కొద్ది సంవత్సరాలలో శాస్త్రీయ కృషి బహ్మాండంగా విస్తరించినదనీ, అయితే కొన్ని దేశాలలో "శాస్త్రీయ భావన" విస్మయకరంగా పరివ్యాప్తి చెందగా, ఇండియాలో మాత్రం అలా జరుగలేదని కేంద్ర పెట్రోలియం మరియు కెమికల్స్ మంత్రి ప్రొఫెసర్ హుమాయూన్ కబీర్ నేడు ఆంధ్ర ప్రదేశ్ శాస్త్రీయ అకాడమీకి ప్రారంభోత్సవం చేస్తూ వివరించారు.

రాష్ట్రస్థాయిలో ఇలాంటి అకాడమీ నిర్వహించడం దేశంలోనే ప్రప్రథమం. హైదరాబాదులో జరిగిన ప్రారంభోత్సవానికి రాష్ట్రీయ మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అధ్యక్షత వహించారు. రాష్ట్రమంతటినుండి ప్రముఖ శాస్త్రవేత్తలు - డాక్టర్ భగవంతం, డా॥ హుసేన్ జహీర్ - వంటివారు ఈ ఉత్సవానికి హాజరైనారు.

ఈ అకాడమీ నెలకొల్పడంలో రాష్ట్ర విద్యా మంత్రి, ప్రదర్శించిన "నోరవ, దూరదృష్టి"నీ, రాష్ట్రప్రభుత్వాన్నీ కబీర్ అభినందించారు.

జీవితానికి సంబంధించిన ప్రతి అంశమూ నేడు శాస్త్ర ప్రభావితమవుతున్నదనీ తత్ఫలితంగా అ వి 16 వ, 17 వ శతాబ్దాలనాటి భాషలతోపోల్చి చూస్తే అతి సంక్లిష్టమైనాయనీ కబీర్ అన్నారు.

మనుష్యుల జీవితంలోనూ, ప్రవర్తనలోనూ సైన్సు సంక్లిష్టత, నెలకొల్పి, సూటిగా ఉండేటట్లు చూడగలదని ఆశించవచ్చు శ్రీ కబీర్ అన్నారు.

శాస్త్రీయ గ్రంథాల ప్రచురణ

ప్రముఖ శాస్త్రీయ గ్రంథాలను ప్రచురించాలన్న ఆంధ్రప్రదేశ్ సైన్సు అకాడమీ ఉద్దేశ్యాన్ని ప్రొఫెసర్ కబీర్ ప్రస్తుతించారు సైన్సుపై ప్రముఖ పుస్తకాలు ప్రచురితమైతే తప్పశాస్త్రీయ అవగాహన కలుగజాలదని కబీర్ చెప్పారు. అన్ని భారతీయ భాషలలోనూ ప్రముఖ శాస్త్రీయ గ్రంథాలు, పత్రికలు, ప్రచురణలు ఇతోధికముగా ప్రచురితం కావాలని ఆయన గట్టిగా చెప్పారు.

నేడు దేశంలో యెక్కువశోరబడుతున్నవి పాఠ్య పుస్తకాలని చెపుతూ, పాఠ్యపుస్తకాలపైననే అధిక శ్రద్ధ వహించడం సక్రమవర్ధతి కాదనీ, అమెరికావంటి దేశాలలో ప్రముఖమయిన శాస్త్రీయ విజ్ఞాన పాత్రికపై పాఠ్యపుస్తకాలు ప్రచురితమౌతాయనికబీర్ తెలిపారు.

శాస్త్రరంగంలో సహకారం నిజయవంతం కాదు

శాస్త్రరంగంలో సహకారంగురించి మాట్లాడుతూ, ఈరంగంలోసహకారం నిజయవంతం కాకపోవచ్చునీ, అది "పెత్తనానికి" దారి తీయవచ్చునీ, సైన్సు ప్రధానముగా వ్యక్తిగతమైన కృషిపై ఆధారపడి ఉంటుందని శ్రీ కబీర్ హెచ్చరించారు.

నేడు కావల్సిందల్లా సహకారము సమన్వయము, వ్యక్తినాయకత్వమేనని ప్రతి శాస్త్రజ్ఞుని దృక్పథములో వైవిధ్యము ఉంటుంది. గనుక పరిశోధనా కృషిలో "డూప్లికేషన్" అంటూ ఏమీ ఉండదని ప్రొఫెసరు కబీరు చెప్పారు.

సైన్సు బహ్మాండంగా అభివృద్ధి చెందుతున్న దృష్ట్యా ప్రభుత్వాన్నీ, సైన్సును రెండు వేర్వేరు విభాగాలుగా భావించడము ఇక సాధ్యము కాదని డా॥ భగవంతం చెప్పారు.

కలిసికట్టుగా శాస్త్రజ్ఞులు కృషిచేస్తేనే గొప్ప ఫలితాలు

తమ ఉత్తమ ఫలితాలను బహిర్గతం చేసి రాష్ట్రానికి సహకరించడం శాస్త్రజ్ఞుల విధికాగా మరోవంక శాస్త్రజ్ఞులను వారి విజ్ఞానాన్ని వీలైనంత ఎక్కువగా ప్రభుత్వము వినియోగించుకోవాలని డా॥ భగవంతం అన్నారు.

శాస్త్రజ్ఞులు వ్యక్తిగతంగా కృషి చేసి పేరు సంపాదించే కాలం గడచిపోయిందనీ ఇక ఇప్పుడు శాస్త్రజ్ఞులు గూపులుగా మాత్రమే సమష్టిగా పరిశ్రమించి గొప్ప ఫలితాలు సాధించగలరని ఆయన చెప్పారు.

శాస్త్రీయ కృషికి సంబంధించి చేసిన వ్యయాన్ని పరిశీలిస్తే, ఆంధ్రప్రదేశ్ చాలా తక్కువ స్థాయిలో మూడవ స్థానమైనాలేదా నాల్గవదో — నిలిచినట్టు ఇటీవలి పరిశీలన తెలుపుతున్నదని డా॥ హుసేన్ జహీరు అన్నారు.

ఆ దృష్టితో చూస్తే అకాడమీ స్థాపితం కావడం గొప్ప విషయమనీ శ్రీ డాక్టర్ జహీర్ అన్నారు

దైనందిన జీవితంపై సైన్సు ప్రభావం పడాలి

ఈదేశంలోని ప్రజల దైనందిన జీవితంపై ఇంతవరకు సైన్సు యొక్క ప్రత్యక్ష ప్రభావమేమీ పడలేదనిఆయన అన్నారు. దైనందిన జీవితంపై శాస్త్రీయ ప్రభావం పడని పక్షములో సైన్సుపై చేసే వ్యయం ప్రయోజన రహితమనీ ఆయన చెప్పారు.

ప్రొఫెసర్ హుమాయూన్ కబీర్‌కు విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు స్వాగతం చెపుతూ, ఇండియా పురో వృద్ధి చెందాలంటే, సైన్సు కొద్దిమందికే పరిమితమై ఉండరాదనీ, అతి సాధారణ ప్రజల నుండి, అగ్ర శాస్త్రజ్ఞులస్థాయి వరకూ శాస్త్రీయ విజ్ఞానం విస్తరించాలని అన్నారు. శాస్త్రీయంగా అభివృద్ధి చెందిన దేశాలలో కూడా చిన్నపిల్లలు సైతం శాస్త్రీయదృక్పథం కలిగిఉంటారని శ్రీ రాజు తెల్పారు.

ఈ అకాడమీ స్థాపనలో సహకరించినందుకు ఆయన ప్రొఫెసర్ కబీర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. విదేశాలలోనూ, ఇండియాలోని ఇతరప్రదేశాలలోనూ ప్రస్తుతం పనిచేస్తున్న రాష్ట్రానికిసంబంధించిన శాస్త్రజ్ఞులకేకాకుండా దేశంలోని ఇతర రాష్ట్రాలనుండి విఖ్యాత శాస్త్రజ్ఞులనుసైతం ఈ అకాడమీ ఆకర్షించగలదన్న ఆశాభావాన్ని శ్రీ పి. వి. జి. రాజు అభివ్యక్త పరిచారు. ఈ కొత్త అకాడమీ పనిచేసే తీరులో ప్రభుత్వప్రతిపత్తిగాగూడా కలిగించుకోదనీ శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రభుత్వం తరపున హామీ యిచ్చారు. రాజకీయ దృక్పథాలను కూడా శాస్త్రీయ విషయాలు మార్చివేశాయనీ ఆయన అన్నారు. ప్రపంచములో సంపూర్ణశాంతి నెలకొంటే అది సైన్సు వల్లనే సిద్ధించగలదని అన్నారు.

ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ, ఉపరాష్ట్రపతి డాక్టర్ జకీర్ హుసేన్, విద్యామంత్రి శ్రీ ఎం. సి. చాగ్లా ఈ సందర్భములో సందేశాలు పంపారు.

శాంతినికేతన్‌కు శ్రీ నెహ్రూ రాక

శాంతినికేతన్, డిసె 23

శాంతినికేతన్ శతాబ్ద్యుత్సవాల్లో పాల్గొనేనిమిత్తం ప్రధాని శ్రీ నెహ్రూ ఈనెల మధ్యాహ్నం ఇక్కడికివచ్చారు.

ఢిల్లీ నుండి శ్రీ నెహ్రూ విమానములో పన్నాగఢ్ విమాన స్థావరానికి చేరుకున్నారు. అక్కడ ఆయనకు శాంతినికేతన్ విశ్వభారతి విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు శ్రీ ఎస్. ఆర్. దాస్, ఇతర కార్యకర్తలు, స్వాగతమిచ్చారు. విశ్వభారతి చేరుకోగానే యూనివర్సిటీ ఎన్. సి. సి. దళము ఆయనకు గౌరవ వందనం సమర్పించారు. బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్, శ్రీ అతుల్యఘోష్ (ఎం. పి.) లు శ్రీ నెహ్రూ వెంట పన్నాగఢ్ నుండి వచ్చారు.

గ్రీక్ ప్రయాణీకుల నౌకదగ్ధం

ఆర్లాండో, డిసెం 23

అట్లాంటికు మహా సముద్రంలో మడీరాకు 180 మైళ్ళు ఉత్తరంగా గ్రీకు నౌకల కొనియాలో అగ్నిరగిలి ప్రేలిపోతూఉన్నది. దీనిలోగల వేయిమంది ప్రయాణీకులు నౌకా సిబ్బందిలో చాదాపు 400 మందిని ప్రమాదపు పిలుపు అందుకొని వేరే నౌకలు వచ్చి ఆదుకొన్నవి. యింకా చాలా మంది మండుతున్న నౌక చుట్టూ సముద్రజలంలో కొట్టుమిట్టాడుతున్నారు. బ్రిటిష్ యునైటెడ్ స్టేట్సు విమానాలు ఈ నౌకపై తిరుగుతూ ప్రయాణీకులు సముద్ర జలంలో మునిగిపోకుండా రక్షించుకొనుటకయి రాష్ట్రపు పడవేసినవి. ఈ మండుతున్న నౌకలోని ప్రయాణీకులలో అధిక సంఖ్యాకులు బ్రిటిష్‌వారట.

బ్రిటిష్ నౌక మాంటుకామ్ 112 మంది ప్రయాణీకులను అట్లాంటినా నౌకపాల్టా 220 మందిని కాపాడినది.

రవి మని సర్క్యులేషన్‌కు వచ్చిన మని ఆర్డరు ఫారాలు

6వ నగర మేజిస్ట్రేట్‌కు స్వాధీనం చేయాలని కోర్టు తీర్పు

హైదరాబాదు, డిసెం 23

రవి మని సర్క్యులేషన్ కంపెనీకి చెల్లించవలసిన మని ఆర్డరు ఫారములు (డబ్బుకాదు) అన్నీ నేటివరకు వచ్చినవి ఆరవ నగర మేజిస్ట్రేటుకు అందచేయవలసినదిగా చీఫ్ సిటీ మేజిస్ట్రేటు మరియు అడిషనల్ సెషన్స్ జడ్జి అగు శ్రీ జి. గురుమూర్తిరావు నేడు ఆయా పోస్టు మాస్టర్లకు ఆదేశాల పంపారు.

ఈ సంస్థకు రు. 2.25 లక్షలమేరకు 15 వేల మని ఆర్డర్లు వచ్చాయని వానిని కోర్టుకు అందజేయవలసినదిగా హైదరాబాద్ పోస్టుమాస్టరు జనరల్‌కు ఆదేశమివ్వాలని పోలీసువారు కోర్టుకు పెట్టుకున్న దరఖాస్తును మేజిస్ట్రేటు తమ తీర్పులో అంగీకరించారు.

నగర పోలీసు కమీషనరు 1963 అక్టోబరు14వ తేదీనచేసిన ఉత్తర్వునను రించి ఇప్పటివరకు రవి మని సర్క్యులేషన్ కంపెనీకి ఇవ్వకుండా ఆపివేసిన అన్నిమని ఆర్డర్లకు ఈ ఉత్తర్వు వర్తిస్తుంది, ఈకేసు ఆరవ మేజిస్ట్రేటుకు మార్చబడినందున అతనికి ఈ ఫారముల అప్పగించాలని ఆదేశమిచ్చారు చీఫ్ సిటీ మేజిస్ట్రేటు.

ఈ సంస్థ ప్రజల మోసం చేస్తున్నదని దీని ప్రధాన నిర్వాహకులు ఐదుగురిపై చీఫ్ సిటి మేజిస్ట్రేటుకు నగర పోలీసు దరఖాస్తు పెట్టుకున్నారు. వీరిపేర్లు శ్రీమతి సీత, శ్రీమతి విమల, నరసింహమూర్తి, నరసింహం, చెంచు రామయ్య వీరంతా సన్నిహిత బంధువులని చార్జిషీటులో పేర్కొనబడినది.

రూ7.60లు చెల్లించినంతమాత్రానరూ 8 వేలు సంపాదించవచ్చని ఈ సంస్థ మోసంచేస్తున్నదని ఈసంస్థ పథకము ఒక నీటిబుగ్గలాంటిదని 1938 జనవరి 25 వ తేదీనుండి 1963 అక్టోబరు 12 వరకు ఇది రు. 2238894లు ప్రజలనుండిలాగి 125 వేల సభ్యులతమ పథకంలో చేర్చుకున్నవారి పరున మెయిన్‌టేన్ చేయబడలేదని ఈ సంస్థ రిజిస్టరు సంస్థకారని చార్జిషీటులో ఆరోపింపబడింది.

1963 డిసెంబరు 21 న పోలీస్ చార్జిషీట్ దాఖలుచేసినప్పుడు రవిమని సర్క్యులేషన్ కంపెనీపేర 65 వేల మనిఆర్డర్లు రు. 225 వేలని నగర పోస్టాఫీసులలో ఉండెవు. అవి చెల్లింపుండా పెండింగ్‌లో ఉంచబడినవి.

బ్యాంకుల జాతీయీకరణకు ఇది అదను కాదు

రాజ్యసభలో స్టేట్ మంత్రి శ్రీ బి.ఆర్.భగత్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, డిసెం 23

ప్రస్తుతానికి బ్యాంకుల జాతీయీకరణను ప్రభుత్వం చేపట్టదని ఆర్థిక శాఖ స్టేట్ మంత్రి శ్రీ బి. ఆర్. భగత్ నేడు రాజ్యసభలో ప్రకటించారు.

నేటితో రాజ్యసభ ప్రస్తుత సమావేశం ముగిసింది.

బ్యాంకుల జాతీయీకరణకు ఇది తగిన సమయం కాదన్నారు శ్రీ భగత్.

బ్యాంకుల శాసనాల బిల్లుపై రాజ్యసభలో జరిగిన చర్చకు సమాధానమిస్తూ బ్యాంకింగ్ విధానంపై రిజర్వు బ్యాంకు కంట్రోలును విస్తృతంచేయటకు ఉద్దేశించిన ఈ బిల్లువల్ల ప్రభుత్వం ఈ సమస్యపై ఏ విధంగా వ్యవహరించదలుస్తున్నదో గ్రహించగలనని శ్రీ భగత్ అన్నారు.

బ్యాంకుల జాతీయీకరణకు ప్రభుత్వం తలపెట్టడంలేదని ఈచర్య స్పష్టం తెలియ పరుస్తున్నదన్నారు ప్రభుత్వం జాతీయ ప్రయోజనాలదృష్ట్యా అట్టి చర్య తీసుకొనవలసివస్తే అందుకు ఏ మాత్రం సందేహించబోదని గూడా వీరు చెప్పారు.

ఈరకే లోకసభ ఆమోదించిన ఈ బిల్లును నేడు రాజ్యసభ ఆమోదించేసది. బ్యాంకులు కానట్టి ఇతర ఆర్థిక సంస్థలపై ఈ బిల్లుద్వారా ప్రభుత్వానికి సంక్రమించే అధికారం మన దేశం

(దివరి సేజీ చూడుడు)

కత్తిచూపి రు8050దోపిడి

హైదరాబాదు, డిసెం 23

బెల్లూరుజిల్లా గూడూరుతాలూకా కోటవద్దగల జారగుమల్లి నివాసిరామిరెడ్డి కోటరెడ్డిని గత శుక్రవారం నల్గురు దోపిడీ చేసి రు. 8050 లాగుకున్నారు. తమ ఊరికి వెళ్ళడానికి గూడూరు బస్సుస్టాండువద్ద కోటరెడ్డి చేచిఉండగా ఒకరు ఈతని వద్దకువచ్చి కోటకు ఆడిటరు కమర్షియల్ టాక్సు ఆఫీసర్ వస్తున్నాడని ఆతనిని ట్రాన్సలర్సు బిల్లు రిజర్వు చేయుమని చెప్పారట. కోటరెడ్డి ఆతనితో కోటగ్రామానికివెళ్ళి తన కారుతో ట్రాన్సలర్సు బిల్లులు పోతుండగా ఒక కారు వారి వద్దకువచ్చి ఆగినది. దాని డ్రైవర్ కమర్షియల్ టాక్సు ఆఫీసరు తమను తీసుకొని రమ్మన్నారని చెప్పి వారిని టావలర్సు బంగళాకు కాకగూడూరు వైపుకీసుకొని వెళ్ళిమధ్య మార్గంలో చల్లకాలువవద్దకారు ఆపాడట అక్కడ నల్గురు అందులోఒకరు పోలీస్ యూనిఫారంలో ఉన్నాడు. వీరిని బెదరించి కత్తిచూపి ఆతనివద్దగల రు. 8050 లాగుకున్నారట.

— —

ఎక్సైజు, మద్యనిషేధం, సాంఘిక సంక్షేమశాఖల మంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు డిశంబరు 24 వ తేదీన కారులో హైదరాబాదునుంచిగుంటూరు వెళ్ళారు. ఆరోజు సాయంత్రం స్టేట్ ఆఫ్టర్ కేర్ హోమ్ హర్షోత్సవంలో పాల్గొంటారు. మర్నాడు సాంఘిక సంక్షేమ, మహిళా సంక్షేమ సంస్థలను సందర్శించి జగ్గయ్యపేట వెళ్తారు. అచ్చట నీటి సరఫరా పథకం ప్రారంభోత్సవంలో పాల్గొంటారు.

అసెంబ్లీ స్పీకర్ కడెం ప్రాజెక్టు సందర్శన

హైదరాబాద్, డిసెం 23

రాష్ట్ర శాసన సభాధ్యక్షుడు శ్రీ బి. వి. సుబ్బారెడ్డి ఇటీవల కడెం ప్రాజెక్టును సందర్శించారు జిల్లా కలెక్టరు శ్రీ నరసింగరాజ్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కూడా శ్రీ సుబ్బారెడ్డి వెంట ఉన్నారు

ఆ తరువాత జిల్లా పరిషత్ సమావేశములో ప్రసంగించి వెనుకబడినప్రాంతమైనందున తెలంగాణా పట్ల ప్రత్యేక ఆదిలాబాద్ జిల్లా పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి చాలా సానుభూతి ఉన్నదని శ్రీ సుబ్బారెడ్డి పేర్కొన్నారు.

శాస్త్రహస్తాలతో 'చౌ' తిరుగుముఖం

ఈజిప్టు పర్యటనలో సాధించినదేమీలేదని పరిశీలకుల భావన

కైరో, డిసెంబరు 23

ఈజిప్టు పర్యటన తరువాత చైనా ప్రధాని చౌ ఎన్ లై కేవలము "శూన్యహస్తాలతోనే" తిరుగు ముఖం పట్టినట్టు ఇక్కడ రాజకీయ పరిశీలకులలో అధిక సంఖ్యాకులు భావిస్తున్నారు.

అనేక అంతర్జాతీయ సమస్యలపై చైనా దృక్పథాన్ని వ్యక్తపరచడానికి ఎక్కువలో ఎక్కువ, చైనా ప్రధాని తమ ఈ పర్యటనను ఉపయోగించుకొనవచ్చు. తాను ఎక్కువ పట్టుదల చూపుకున్న బాండుంగ్ తరహా రెండవ సమావేశము ఏర్పాటుకు కానీ మాస్కోతో తమకున్న సైద్ధాంతిక విభేదాలపై కానీ శ్రీ చౌ ఈ పర్యటనలో ఎవరి సానుభూతినీ సాధించలేక పోయారు.

స్థానిక పత్రికలేవీ, చైనా ప్రధాని ఇక్కడ పర్యటనలో ఉండగా అటు అమెరికాపైన ఇటు రష్యాపైన ఏవిధమైన విమర్శలు చేయకపోవడం ముఖ్యంగా ఈ పరిశీలకులు గమనించిన విషయం. దీనికి కారణం ఏదేశ వ్యతిరేక ప్రచారానికైనా తమ దేశం ఉపయోగించుకొనవలదనదనే అభిప్రాయం ఇతర ప్రభుత్వాలకు ఏర్పడకూడదని శ్రీ నాసర్ భావించడమే దీనికి కారణమని తెలుస్తున్నది.

ఆఫ్రికా జాతీయ ఉద్యమాలన్నింటికీ మద్దతును ప్రకటిస్తూ ఆదేశాలలో అక్కడక్కడ ఇంకా పాతుకొని ఉన్న సామ్రాజ్య తత్వాన్ని విమర్శించి, ఆఫ్రికా పర్యటనకు శ్రీ చౌ దారితీసుకున్నారు.

ఆఫ్రేషియా సౌహార్ద సంఘము, కొన్ని సందర్భాలలో వామపక్షానికి చెందినదనే విమర్శలకు గురియైనప్పటికీ ఇక్కడ చౌ ఉనికిని అది గుర్తించక పోవడము గమనించగిన మరొక విషయం. పాటవపరీక్షల పాషిక ఒప్పందాన్ని వ్యతిరేకిస్తూ అనేక ఇతర సమస్యలపై చైనా ప్రతినిధి విముఖతను ప్రకటించడమే సౌహార్ద సంఘము ఈ విధమైన విధానాన్ని అవలంబించడానికి కారణమని అభిజ్ఞవర్గాలు భావిస్తున్నాయి.

ఈ పర్యటనలో చైనా ప్రధాని సాధించగలిగినదల్లా పెకింగ్ సందర్శనానికి నాసరును ఒప్పించగలగడమే. ఇదే విధంగా ఆఫ్రేషియా ఇతర నాయకులనుకూడా చైనాకు ఆహ్వానించి తను ఒంటరితనాన్ని పోగొట్టుకోటానికి చైనా యత్నిస్తున్నదని చెప్పవచ్చును.

నగరంలో 2 గ్యాస్ టర్బైన్ సెట్లు ఏర్పాటు

జనవరి 26 నుండి విద్యుచ్ఛక్తి కొరత నివారణకు చర్య

హైదరాబాద్, డిసెంబరు 23

జనవరి నెల 26వ తేదీనుండి జంట నగరాలలో విద్యుచ్ఛక్తి కొరత తీరవచ్చునని తెలుస్తున్నది. ఆనాటినుండి హుసేన్ సాగరు పవర్ స్టేషను ద్వారా అదనముగా మరొక రెండు విద్యుచ్ఛక్తి ఉత్పాదన యంత్రాలు నెలకొల్పనున్నట్లు తెలియవచ్చింది.

పరిమెగావాట్ల ఉత్పాదనశక్తిగల ఈ రెండు గ్యాస్ టర్బైన్సెట్లు నెలకొల్పటానికి ప్రాథమిక కార్యక్రమమంతా పూర్తి కావచ్చినది. త్వరలోనే వీటి నిర్వహణకుగాను అమెరికా నుండి ఇద్దరు ఇంజనీర్లు కూడా రాబోతున్నారు.

మద్రాస్ నుండి వీటిని నగరానికి తరలించేందుకు రైల్వేశాఖ కూడా తగు ఏర్పాటు చేసింది.

రెండు కిత్తాలలో ఇక్కడకు చేరనున్న యంత్రపరికరాలు మొదటికిత్తా కడవరకు చేర్చబడింది.

అక్కడినుండి రాయమారు వాడి మీదుగా సనత్‌నగరు రైల్వే ఆవరణకు ఇది తరలించబడుతుంది. ఆ తరువాత వాటిని హుసేన్ సాగరు పవరుహౌస్ దగ్గరకు చేర్చేందుకు ఇక్కడి సైనికాధికారులతో సంప్రదింపులు పూర్తి అయినట్లు తెలుస్తున్నది.

తెలంగాణాలో మద్యనిషేధాన్ని ప్రవేశపెట్టే సమస్య

హైదరాబాదు, డిసెం 23

తెలంగాణాకు మద్యనిషేధాన్ని వర్తింపచేసే విషయమై నిన్న ప్లానింగ్ కమిషన్ సభ్యులు శ్రీ మన్నారాయణతో కలసి శ్రీయుతులు టి. హయగ్రీవాచారి తెలంగాణా ప్రాంతీయ కమిటి చైర్మెన్, కాసు దేవనాయక్ డిప్యూటి స్పీకర్, బి. రామ్‌దేవ్ నగర కాంగ్రెస్ కమిటిఅధ్యక్షులు మరికొందరు చర్చించారు.

తెలంగాణాలో మద్యనిషేధాన్ని ప్రవేశపెట్టేట్టయితే రాష్ట్ర ప్రభుత్వానికి కలిగే నష్టంలో 50 శాతాన్ని భరించుటకు తాము సిద్ధంగాఉన్నటుల ప్లానింగ్ కమిషన్ తెలిపినదని కాని ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయమై ఏమీ తెలుపలేదని శ్రీ మన్నారాయణ చెప్పారు. తెలంగాణాలో యిప్పటికయినా రాష్ట్ర ప్రభుత్వము దశలవారీగానైనా మద్యనిషేధాన్ని ప్రవేశపెట్టవచ్చని శ్రీ మన్నారాయణ అన్నారు.

— —

పంచాయతీ అధ్యక్షులితొలగింపు

హైదరాబాద్, డిసెంబరు 23

గుంటూరుజిల్లా సత్తెనపల్లి తాలూకా గారపాడు గ్రామ పంచాయతీ అధ్యక్షత పదవినుంచి శ్రీ మక్కెన వెంకటేశ్వరరావును 1964 జనవరి 10 వ తేదీనుంచి తొలగించడానికి గుంటూరు రెవెన్యూ డివిజనల్ ఆఫీసరు ఉత్తర్వు చేశారు.

....— —

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. పి. పాయ్ డిశంబరు 24 వ తేదీన ఉదయం 7 గంటలకు కారులో హైదరాబాదునుంచి వరంగల్ వెళ్ళి అదే రోజు రాత్రి రాజధాని తిరిగివస్తారు.

రాజ్యసభలో ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం పొడిగింపు బిల్లు ఆమోదం

న్యూఢిల్లీ, డిసెం 23

ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టాన్ని మరో 3 సంవత్సరాలు-1966వరకూ-పొడిగించే బిల్లును లోకసభ ఆమోదించిన మేరకు నేడు రాజ్యసభ కూడా ఆమోదించింది.

ఈ ఆమోదానికి ముందు శ్రీ గౌరి మురహరి [సోషలిస్టు], అబ్దుల్ ఘనీ (స్వతంత్ర) నిరసన సూచకముగా వాకౌట్ జరిపారు. శ్రీ భూపేశ్ గుప్త మరొక కమ్యూనిస్టు సభ్యుడు కూడా వాకౌట్ చేశారు.

రు. 11050 లక్షల విలువచేసే ఖనిజం ఉత్పత్తి

ఈ సంవత్సర అర్ధభాగంలో 19 శాతం ఉత్పత్తి పెరుగుదల

న్యూఢిల్లీ, డిసెం 23

గనులకు సంబంధించిన సమాచార కార్యాలయంనుంచి అందినవార్తలను బట్టి 1963 వ సంవత్సరం ప్రథమార్ధములో జనవరి నుంచి జూన్‌వరకు భారతదేశంలో వివిధ గనులనుంచి రూ. 11050లక్షలు విలువచేసే ఖనిజ ద్రవ్యకం జరిగిందని తెలుస్తున్నది. గత సంవత్సరం మొదటి ఆరు నెలల కాలములో ఉత్పత్తి అయిన ఖనిజకంటె ఈ సంవత్సరం మొదటి ఆరు నెలలలో ఉత్పత్తి అయిన ఖనిజ విలువ రూ. 1780 లక్షలు ఎక్కువ. బొగ్గు, లిగ్నైటు, ఇనుప ఖనిజం, లవణం అధికంగా ఉత్పత్తి కానడంచేత ఇలా మొత్తం ఉత్పత్తిలో 19 శాతం పెరుగుదల కన్పించింది. రూ. 7870 లక్షలువిలువ చేసే బొగ్గు, లిగ్నైటు ఉత్పత్తి అయింది. ఇది 1963 వ సంవత్సరంలో ప్రథమార్ధంలో వివిధగనులలోఖనిజోత్పత్తి విలువలో 71 శాతం. రూ. 1940 లక్షలు విలువచేసే లోహఖనిజంఉత్పత్తి అయింది.

అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనం

హైద్రాబాద్

1964 జనవరి 1 నుండి ఫిబ్రవరి 10 వరకు

1-1-1964 గొప్ప ప్రారంభం

మైసూరు ముఖ్యమంత్రి

శ్రీ నిజలింగప్పగారు ప్రదర్శనను ప్రారంభించెదరు.

* పశు ప్రదర్శనం: జనవరి 10, 11 తేదీలు.
* కోళ్ళ ప్రదర్శనం: జనవరి 21, 22, 23 తేదీలు.
* శునక ప్రదర్శనం: జనవరి 27, 28 తేదీలు.
* ఉద్యానవన ప్రదర్శనం: ఫిబ్రవరి 1, 2 తేదీలు.
* స్త్రీల రోజులు: జనవరి 9, 16, 23, 29 తేదీలు మరియు ఫిబ్రవరి 6వ తేది.

స్టాల్ యజమానులు తమ స్టాల్స్‌ను 30-12-1963 వరకు ఆక్రమించుకోగలరు.

(EX 64-12/4)

మద్యనిషేధ కార్యాచరణసంఘం ఏర్పాటు

హైదరాబాదు, డిసెం 23

మద్యనిషేధం విధానాన్ని సక్రమంగా అమలుపరిచేవిధంగా రాష్ట్రంలో ప్రత్యక్ష చర్య చేపట్టేందుకు ఒక కార్యక్రమాన్ని రూపొందించేనిమిత్తం 20 మంది సభ్యులతో ఒక కార్యాచరణ సంఘం ఏర్పాటు చేయబడినది. సభ్యుల పేర్లు: శ్రీయుతులు వెన్నెలకంటిరాఘవయ్య, సాంఘిక సుబ్రమణ్యం, మానేపల్లి మల్లికార్జునగుప్తా, రాయన శ్రీరామమూర్తి, మానికొండ సత్యనారాయణమూర్తిరాజు, బొమ్మశేషు రెడ్డి, శ్రీమతి టి. స్వరాజ్యలక్ష్మి, శ్రీమతి బి. సరోజినీ తదితరులు.

నిన్న ఉదయం ఆంధ్రప్రదేశ్ మద్యనిషేధ సమితికి చెందిన దాదాపు 800 మంది కార్యకర్తలు సుదీర్ఘ చర్చలు జరిపిన తర్వాత ఈ సంఘం ఏర్పాటుకు అనుకూలముగా ఓటు చేశారు. రాష్ట్రములో సంపూర్ణ మద్యనిషేధాన్ని అమలు చేయడానికి తమసహాయతను ఉపన్యాసాల్లో తెలియజేసిన అధికారములో గల వ్యక్తులు, మరియు కాంగ్రెసు వాదులకు ప్రతిచర్యగా ఈ సంఘం ఏర్పాటుకు ఓటుచేశారు.

ఈ కార్యాచరణ సంఘంలో మరికొంత మంది సభ్యులను చేర్చుకోవడానికి కూడా మద్యనిషేధ సమితి నిర్ణయించినది. తెలంగాణా ప్రాంతంలో గల మద్యపాన దుకాణాలు, ఆంధ్రప్రాంతంలో గల నీరాదుకాణాలఎదుట పికెటింగ్ రూపంలో ప్రత్యక్ష చర్య చేపట్టనున్నట్లు ఈసమితి ప్రకటించినది.

ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టరాదని మొరార్జీ

వీలైనంత త్వరలో మద్యనిషేధం అమలుపరిచే విధంగా మాత్రం రాష్ట్ర ప్రభుత్వాలను లేదా కేంద్రాన్ని కోరాలిగానీ వాటిని ఇరకాటంలోపెట్టరాదని మాజీ కేంద్రార్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయి అఖిలభారత మద్యనిషేధ కార్యకర్తల అంతిమ సమావేశములో విజ్ఞప్తి చేశారు. సత్యాగ్రహం అందరికీ జన్మహక్కే అయినప్పటికీ, విచక్షణారహితంగా దాన్ని ఒకఆయుధంగా ప్రతి వారూ వాడుకోరాదని హితవు చెప్పారు. ప్రేమ, నమత, పవిత్రతలను మొదటఅలవర్చుకోవాలనీ రాజకీయాలను అందులోనికి దిగుమతి చేసుకోరాదనీ, ప్రజలకు ఈవిషయంలో బాగా బోధన చేయాలన్నారు.

— ....

నిర్బంధంగా శిస్తు బకాయ వసూళ్లు

నల్గొండ జిల్లాలో రైతుల ఆందోళన

(మా విలేఖరి)

నల్గొండ, డిసెం 23

నల్లగొండ జిల్లాలో తకావి బకాయలు, శిస్తుబకాయలు మొదలగు వసూళ్లు నిర్బంధంగా సాగుచున్నట్లుగా తెలియుచున్నది. ప్రస్తుతం యే పంట చేతులలో లేకపోవడంవలన రైతులు ఆర్థికంగా చాలా యిబ్బందిపడుచున్న తరుణంలో ప్రత్యేక వసూళ్ళ ఉద్యమము ప్రారంభించడముతో రైతులు చాలా ఆందోళన చెందుతున్నట్లుగా తెలియుచున్నది.

నల్లగొండజిల్లాలో ఆదునులో సంతృప్తికరంగా వర్షాలుపడనందున వ్యవసాయ బావులలో పొలాలకు నీరు సరిపోనందున బావులలో పూడికలుతీయుచున్నారు. వర్షాభావంవలన భూమిపై బచ్చికపడనందున జిల్లాలోని వివిధ ప్రాంతములలో పశుగ్రాసం గూడా కరువైనట్లుగా తెలియుచున్నది. భూమిశిస్తు వేసుగికలుపులకు అధికంగా పశుగ్రాసం మొదలగు వ్యయాలుఉన్న సమయంలో ఒక్కుమ్మడిగా బకాయల వసూళ్ళ ఉద్యమం ప్రారంభించడంలో చాలావరకు వ్యయసాయం స్తంభించే అవకాశాలున్నవని తెలుస్తున్నది.

రెవిన్యూ అధికారులు బాకీదారుల పశువులు మొదలగువాటిని జప్తులుచేసి వేలం వేయుటకు నిశ్చయించుకొన్నట్లుగా కూడా తెలియుచున్నది.

నీటిపారుదల అభివృద్ధి కృషి

నల్లగొండజిల్లా నీటిపారుదల అభివృద్ధి సంఘ సమావేశము యిటీవల జిల్లా కలెక్టరు అధ్యక్షతన సమావేశమైనది. జిల్లాలోని మధ్యరకం మూసి ప్రాజెక్టు క్రింద 33057 ఎకరాల భూమిసాగులోకి వచ్చినది.

నల్లగొండజిల్లాలో మెట్టభూమిని తరిభూమిగా మార్చడానికి రైతులకు దీర్ఘకాలిక ఋణాలు ఇచ్చేందుకయి 24 66లక్షల రూపాయలు ఆమోదించబడినది. డిసెంబరు మాసాంతరమువరకు 40 వేల రూపాలు ఋణం యివ్వడానికి నిశ్చయింపబడినది.

— ....

కేంద్ర నీటి పారుదల శాఖ మంత్రి డా॥ కె. ఎల్. రావు, కేంద్ర పెట్రోలియం వ్యవహారాలమంత్రి డా॥ హుమాయూన్ కబీర్, డా॥ సూరిభగవంతం, డా॥ పంపేన్ జహీర్‌లు డిసెంబరు 23 న హైదరాబాద్ నగరానికివిచ్చేశారు.

శోభకృత్ నామ సం॥ పుష్య శు॥ అష్టమి ప 12-41 ఉభా సా 4-37 రా వ 3-58 మొ: 5-29 వరకు (శాలివాహన శకము: 3-10-1895) 24-12-1968 మంగళవారము

> "ఇది యితిహాస వరము
> దనుఁ జనివిన వారలకు
> వినిన జనముల కాయుః
> ప్రదమగు లక్ష్మీ కీర్త్యా
> భ్యుదయంబుల నిచ్చు
> సుగతి యును గావిం
> చున్.
>
> —భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

24 డిసెంబరు 1968

మంగళ వారము

ఆదిలోనే హంసపాదు

—(o)—

కమ్యూనిస్టుచైనా పగటి వేషగాళ్ల కపట నాటకము మొదటి అంకములోనే నూటికి నూరుపాళ్లు విఫలమైపోయినది; కమ్యూనిస్టుచైనా ప్రధాని చౌఎన్‌లై, అతని అనుచర బృందము సంయుక్త అరబ్ రిపబ్లిక్‌లో యేమియును సాధించలేక పోయినారని కైరోనుండి అందుతున్న వివిధ వార్తలవలన స్పష్టమగుచున్నది. నిజానికి యీ దశలో చౌఎన్‌లై పర్యటన అధ్యక్షుడు నాసర్‌కు యెంత మాత్రమును యిష్టము లేదని అభిజ్ఞుల అభిప్రాయము. బలవంతముగా అడుగు పెట్టిన అతిథి చౌఎన్‌లై; హృదయ పూర్వకముగా కాకపోయినా కనీసము మాటపరుసకైనా, మర్యాద పేరుతోనైనా అధ్యక్షుడు నాసర్‌కు చౌఎన్‌లైతో మాట్లాడక తప్పలేదు; సంయుక్త అరబ్ రిపబ్లిక్‌లో చౌఎన్‌లై పర్యటన కార్యక్రమాన్ని పరిశీలించిన వారికి యీవిషయము స్పష్టముకాగలదు. చౌఎన్‌లై పర్యటన సందర్భంలో "ప్రొటొకోల్"ను అతిక్రమించి స్వాగత సన్మానాలు యేర్పాటు చేయలేదు. అంతేగాక ప్రజా సంరంభము గూడ కమ్యూనిస్టుచైనా కార్మిక నియంత పర్యటన సందర్భమున అరబ్ రిపబ్లిక్‌లో కనుపించ లేదు. చౌఎన్‌లై ముఖ్యాతిథి అరబ్ రిపబ్లిక్‌లో రష్యనులు నిర్మించుచున్న అస్వాన్ డాంను చూడడము యిష్టము లేదట. కాని అధ్యక్షుడు నాసర్ ముక్కుపట్టుకొని తనఅతిథికి అదేడాంను చూపించినాడు.

చౌఎన్‌లై పర్యటన ప్రభావము గా ఆసియా, ఆఫ్రికా రాజ్యాలలో భారతదేశపు ప్రతిష్ఠకు పలుకుబడికి, స్నేహానికి పెద్దదెబ్బ తగులగలదను ఆందోళన కొన్ని వర్గాలలో ప్రబలియున్నది. సంయుక్త అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాసరు గూడ చైనా మాంత్రికులమాయమర్మాలకు లోనుకాగలడని, భారత దేశపు అభిప్రాయాలకు భిన్నమైన నిర్ణయాలకు తలఒగ్గగలడని కొందరు భావించుట జరిగినది. అయితే యీ అభిప్రాయాలు ఆధార రహితమైనవని, సరియైనవి కావని వారము పదిరోజుల పర్యటన సమాప్తమైన సందర్భమున సంయుక్త అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు గమాల్ అబ్దుల్ నాసరు, చౌఎన్‌లై కలిసి వెలువరించిన సంయుక్త ప్రకటన వలన విశదమగుచున్నది. అధ్యక్షుడు నాసరువద్ద చౌనామాంత్రికుల ముష్కర వేషాలు, కుటిల చేష్టలు, కల్లిబొల్లి కబుర్లు పని చేయలేదని సంయుక్త ప్రకటనను జాగ్రత్తగా గమనించిన వారికి తెలియకపోదు.

సంయుక్త ప్రకటన వెలువడక ముందు పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో మాట్లాడుచు చౌఎన్‌లై తనకు అరబ్ రిపబ్లిక్‌లో జరిగిన ఆశాభంగాన్ని చాటకనే చాటుకొన్నాడు. తమ దేశము అలీన రాజ్యము కాదని, ఒకకూటమికి చెందిన దేశమని చౌఎన్‌లై అంగీకరించినాడు. అంటే యిక కొద్ది రోజులలోనే జరుగనున్న అలీన రాజ్యాల సమావేశములో పాల్గొనడానికి తమకు అర్హత లేదని చౌఎన్‌లై ఒప్పుకొన్నాడన్నమాట. అలీన రాజ్యాల సమావేశాన్ని భగ్నము చేసి ఆసియా, ఆఫ్రికా రాజ్యాల సమావేశానికి ఆయా దేశాలను పురికొల్పడము చౌఎన్‌లై ముఖ్య ప్రధానఆశయము; కాని అరబురిపబ్లిక్‌లో యీ పాచిక పారలేదు. 1955 లో జగిరిన బాండుంగు సమావేశాన్ని చరిత్రలో మైలురాయిగా సంయుక్త ప్రకటన పేర్కొన్నది; యీ విషయములో భేదాభిప్రాయము యెవరికిని లేదు; యెనిమిది సంవత్సరాల క్రిందటిపరిస్థితి వేరు; అప్పుడు ఆ సమావేశాన్ని "చరిత్రలో మైలురాయిగా" రూపొందించిన ఘనత భారత దేశానిది, మహానాయకుడు జవహర్లాల్ దితప్ప మరొకరిది కాదు. సంయుక్త ప్రకటనలో మరొక బాండుంగ్ సమావేశము ప్రసక్తిలేదు; యిది భారత దేశానికి విజయము. సంయుక్త ప్రకటనలో నిరాయుధీకరణ ఆవశ్యకత నొక్కిచెప్పబడినది; యిది కమ్యూనిస్టుచైనాకు పృష్ఠాడనము వంటిది. మొత్తము మీద చౌఎన్‌లై ముఖ్యమంచి ముహూర్తములో పర్యటనకు బయలుదేరి లేదన్నది సంయుక్త అరబ్ రిపబ్లిక్‌లోనే స్పష్టమయిపోయినది. సంయుక్త అరబురిపబ్లికులో కమ్యూనిస్టుచైనా పగటి వేషగాళ్ల ఆటలు సాగలేదు. ఇక ముందటి పర్యటనలో యేమి జరుగనున్నదో వేచి చూడవలసియున్నది.

.....

పాక్-భారత దేశాల కాన్ఫెడరేషన్

ఆచార్యవినోబాభావే సూచన

సర్వోదయపురి, డిసెం 23

మత ప్రాతిపదికపై కాశ్మీర్‌ను విభజించడమంటే 16 సంవత్సరాల క్రితము భారతదేశం చేసిన ఘోరాన్నే మళ్ళీ చేయడమన్నమాట అనిఆచార్యవినోబాభావే నిన్న పేర్కొన్నారు. ఆనాడు మహాత్మా గాంధీ సలహాలను త్రోసి రాజని దేశ విభజనకు అంగీకరించడం జరిగింది మహాత్ముని జీవితములో దేశ విభజన విషాద సంఘటనమని ఆచార్య భావే ప్రస్తావించారు.

ఈనాడు ఇండియా - పాకిస్థాన్‌లు కలిసిపోవాలని తాను చెప్పడములేదని కాని ఉభయదేశాల కాన్ఫెడరేషన్‌ను గురించి ఆలోచించవచ్చునని శ్రీభావే అన్నారు.

—....

సప్తమ నౌకా దళ పథకం భారత పన్నాగం కాదు

ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ వెల్లడి

ఢాకా, డిసెం 23

హిందూ మహాసముద్రంలో అమెరికా సప్తమ నౌకా దళం తన కార్యకలాపాలను విస్తృతం చేయడం భారతదేశం పన్నిన పథకం కాదని తాను భావిస్తున్నట్లు పాక్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ విలేఖరులతో అన్నాడు,

సప్తమ నౌకా దళం వ్యవహారం వల్ల ప్రాచ్య ఉపఖండంలో బలాబలాలు అస్తవ్యస్తమౌతాయా అన్న ప్రశ్నకాయన నేరుగా ఎట్టి జవాబునూ ఇవ్వలేదు.

రెండవ బాండుంగ్ సమావేశాన్ని గురించిన పాకిస్థాన్ ప్రయత్నాలపై ప్రశ్నలకు జవాబిస్తూ అయూబ్‌ఖాన్ ఆ సమావేశంవల్ల ఆఫ్రోఏషియా దేశాల సమస్యలు పరిష్కారమౌతాయని తాను భావించడం లేదన్నాడు.

కొత్తగూడెంలో ఎరువుల కర్మాగారం

అలయిడ్ కెమికల్స్, ఆంధ్ర సుగర్స్ కంపెనీల సంయుక్తాధ్వర్యాన ఏర్పాటు

న్యూయార్క్, డిసెం 23

ఆంధ్ర సుగర్స్ లిమిటెడ్ సంస్థవారు అలయిడ్ కెమికల్ కార్పొరేషన్‌కు చెందిన స్వతజని విభాగంవారు కలిసి భారత దేశంలో 35 మిలియన్ డాలర్ల ఖర్చుతో ఒక ఎరువుల కర్మాగారాన్ని కొత్తగూడెంలో నిర్మించడానికి ఉద్యమిస్తున్నట్లు అలయిడ్ కెమికల్స్ అధ్యక్షుడు చెస్టర్ బ్రౌన్ నిన్న ప్రకటించాడు.

భారత ప్రభుత్వంతో ఈ కర్మాగార నిర్మాణాన్ని గురించి సంప్రదింపులు జరుగుతున్నాయనీ ఈ కర్మాగారాన్ని నిర్వహించేదుకు హిందూస్థాన్ అలయిడ్ కెమికల్స్ లిమిటెడ్ అను సంస్థ ఏర్పాటవుతుందనీ చెస్టర్ బ్రౌన్ తెలిపాడు.

ఈ ఎరువుల కర్మాగారంలో అమ్మోనియా, యూరియా ఉత్పత్తి అవుతాయి, 1964 తొలి భాగంలో కర్మాగార నిర్మాణం ప్రారంభం కాగలదని తెలుస్తున్నది. మొదట్లో అలయిడ్ కెమికల్స్ నిపుణులు నిర్మాణ కార్యక్రమాలకు అజమాయిషీ వహిస్తారు. తర్వాత భారతీయ నిపుణులకు తగు శిక్షణ ఇవ్వబడుతుంది.

ఈ సంస్థలో 43 శాతం వాటాలు అలయిడ్ కెమికల్స్‌కు ఉంటాయి.

.....

సందా బసముందు వాజపేయి ప్రాయోపవేశం

రాజ్యసభలో జనసంఘ ప్రముఖుని బెదిరింపు

న్యూఢిల్లీ, డిసెం 23

విదేశీ శక్తుల సహాయముతో నెహ్రూను పదవీచ్యుతుణ్ణి చేయాలని మనదేశంలో ప్రతిపక్షాలు ప్రయత్నాలు చేసినట్లు పంజాబ్ హోంమంత్రి శ్రీ మోహన్‌లాల్ ఆరోపణను ఖండించనైనా ఖండించాలి, లేకుంటే ఋజువు పరచాలనీ కాని పక్షంలో తానుకేంద్ర హోంమంత్రి శ్రీ నందా బసముందు ఆమరణ ప్రాయోపవేశానికి పూనుకొంటాననీ ఈవేళ రాజ్యసభలో శ్రీ ఎ.బి. వాజపేయీ (జనసంఘం) బెదిరించారు

విదేశీ సహాయంతో ప్రస్తుత ప్రభుత్వాన్ని కూలద్రోయదలిచే ఏ పార్టీలోనూ తాను సభ్యుడుగా ఉండదలచలేదనీ అంతకన్న మరణమే తానుకోరుకుంటాననీ శ్రీ వాజపేయీ నేడు రాజ్యసభలో స్ప్రెంటిక్ డిటెన్షన్ చట్టంపై చర్చ సందర్భంగా పేర్కొన్నారు.

కేంద్ర హోంమంత్రి ఈ ఆరోపణకు సంబంధించినప్రతిపక్షం పేరూ, ఆవిదేశం పేరూ స్పష్టపరుపాలని కూడా శ్రీ వాజపేయీ డిమాండు చేశారు. ఇటువంటి ఆరోపణలు చేస్తూ దేశ శాంతి సమగ్రతల పరిపోషణకు ఇతర పక్షాల సహకారాన్ని అర్థించడంలో అర్థము లేదని కూడా ఆయన విమర్శించారు.

—....—

సప్తమ నౌకాదళం సమస్య పాకిస్తాన్‌కు ఆందోళనకరమని భుట్టో

ఢాకా, డిసెం 23

హిందూమహాసముద్రంలో అమెరికా సప్తమ నౌకాదళం కార్యకలాపాలు విస్తరింపజేయడమంటే పాకిస్తానుకు ఆందోళనకరమైన అంశమే కాబట్టి ఆ విషయమై గట్టిగా సమాలోచించబడుతున్నట్లు పాక్ విదేశాంగమంత్రి భుట్టో ఇక్కడ పేర్కొన్నారు.

గతవారం అమెరికా సేనాధ్యక్ష మండలి అధ్యక్షుడు జనరల్ మాక్స్‌వెల్ టేలర్ పాకిస్తాన్ వచ్చినప్పుడు ఈ సప్తమ నౌకాదళం వ్యవహారము సూచనప్రాయంగా ప్రస్తావించాడట. వివరాలేమీ చర్చించబడలేదని ఆయన అన్నాడు. తాను ఈమధ్య సింహళం వెళ్ళినప్పుడు కూడా ఈ సప్తమ నౌకాదళం సమస్య చర్చించబడినట్లు భుట్టో పేర్కొన్నారు.

పాకిస్తాన్‌ను అమెరికా స్నేహ సంబంధాల్ని గురించి అమెరికా అండర్ సెక్రటరీ జార్జిబాల్ కావించిన ప్రతిపాదనల చర్చల కొనసాగింపునకు కొన్ని సైనిక వ్యవహారాల చర్చలకు మాక్స్‌వెల్ టేలర్ రాక ఉద్దేశించబడినట్లు భుట్టో అన్నాడు.

రెండవ ఆఫ్రోఏషియా రాజ్యాల సమావేశం ఏర్పాటు అనకాశాలు నానాటికీ అభివృద్ధి చెందుతున్నట్లు కూడా భుట్టో ప్రస్తావించాడు.

ఆ సమావేశంవల్ల ఆఫ్రోఏషియా దేశాల సమస్యలు పరిష్కారమౌతాయని తాను భావించడం లేదన్నాడు.

అనంతపురంలో నాటక కళా పరిషత్ సదస్సు

రామదాసు చెరసాల రంగం

ఏకాపాత్రాభినయం పోటీ

గుడివాడ, డిసెం 23

ఆంధ్రనాటక కళాపరిషత్తు కార్యవర్గ సమావేశము డిసెంబరు 15 వ తేదీన శరత్‌టాకీసులో పరిషదుపాధ్యక్షులు శ్రీ కాజ వేంకట్రామయ్య అధ్యక్షతను జరిగినది.

ఇటీవల దివంగతులయిన కళారాధకులు శ్రీ గరికపాటి రాజారావు, సి.యస్.ఆర్ ఆంజనేయులు తదితరుల ఆత్మశాంతికి ప్రార్థించుచూ తీర్మానం చేయడమైనది.

ఆంధ్రనాటక కళాపరిషత్తు 23 వ వార్షికమహాసభలు అనంతపురములో జరుపుటకు అభ్యుదయ కళాసమితి (అనంతపురం) కార్యదర్శి శ్రీ కె. సత్యరంగారావు వ్రాసిన లేఖనాధారంగా చర్చించి వచ్చే ప్రదేశంలో అనంతపురములో పరిషన్మహాసభలు జరుపుటకు తీర్మానించబడింది.

ఆ మహాసభలలో ప్రత్యేక ప్రాతినిధ్యమువకు కీ॥శే॥ సి.యస్.ఆర్. ఆంజనేయులు స్మరణార్థముగా కీ॥శే॥ ధర్మవరం గోపాలాచార్యుల "రామదాసు" నాటకం పంచమాంకములోని ద్వితీయరంగం "రాసుదాసు చెరసాల" దృశ్యభాగము పాత్రముగా నిర్ణయింపబడినది.

ఈ మహాసభలలో ఉదయకార్యక్రమమున కీ॥శే॥ డాక్టరు గరికపాటి రాజారావుగారి స్మరణార్థముగా "నాట్యగోష్ఠి" నిర్వహించుటకు తీర్మానించడమైనది.

నికోసియాలో సమరం

గ్రీకులు-టర్కుల మధ్య తీవ్ర వాతావరణం

నికోసియా, డిసెంబరు 23

సైప్రస్ సైనిక కేంద్ర స్థావరంలో భారీ యెత్తున నిన్న తుపాకి కాల్పులతో సంకుల సమరం రేగినట్లు వార్తలు చేరుతున్నాయి.

నికోసియా నగరంలో పలుతావులందు గత రాత్రి గ్రీకులు - టర్కుల మధ్య తీవ్ర వాతావరణం ఏర్పడి కలహాలు సంభవించాయట. దాదాపు నగరంలో యుద్ధమే సాగుతున్నదని రాయిటర్ విలేఖరి వ్రాశాడు.

హోటళ్లు, బార్లు, రెస్టారెంట్లు మూసివేశారు. ప్రజలు ఇళ్ళలో గడియలు పెట్టుకొనికూర్చున్నారు. వారు ఇళ్ళలో దీపాలు కూడా ఆర్పివేసుకున్నారు.

నగరవీధుల్లో అంబులెన్సులు తిరుగాడుతున్నాయి.

....—

ప్రణాళికపై విమర్శ అనుచితం: భగత్

కలకత్తా, డిసెం 23

దేశ ప్రణాళికలను విమర్శించడం కేవలం దురభిప్రాయ సహితమైనదే కాకుండా చాలా అనుచితమైనదని కేంద్ర ప్రణాళిక శాఖ మంత్రి శ్రీ బి. ఆర్. భగత్ నిన్న ప్రణాళిక విమర్శలపై దాడిసల్పారు.

భారతీయ ఆర్థిక వ్యవహారాల మండలి పదకొండవ వార్షిక సమావేశంలో "ప్రణాళిక, మరియు అభివృద్ధి కార్యక్రమాలు" గురించి మాట్లాడుతూ, ప్రణాళిక విఫలమైనదని యీ గత కొద్ది వారాలుగా తరుచుగా పేర్కొనబడుతున్నదని భగత్ అన్నారు.

చికట్లో కూర్చొని వేసినఅంచనాగా తాము భావిస్తున్నామనీ, అలాంటి అంచనాకు ఆధారమేమీ లేదనీ అన్నారాయన.

నిర్దిష్ట కార్యక్రమం ప్రకారం పారిశ్రామికాభివృద్ధి జరగకపోవడం నిజమేననీ, ఏటా జరుగలేదన్న విషయంతో ప్రణాళికా ప్రాతిపదికే తప్పులని విమర్శించడం సబబు కాదన్నారు భగత్.

"అభివృద్ధి పథకాల అమలుకు ప్రజలు సహకరించాలి"

చేర్యాలలో శ్రీ నూకల రామచంద్రారెడ్డి విజ్ఞప్తి

హైదరాబాదు, డిసెం 23

తమ ఆదాయము, అవసరాలు దృష్టిలో పెట్టుకొని పథకాలు రూపొందించుకొని వాటిని అమలు జరుపుకొనేందుకు పంచాయతీ రాజ్ ప్రగామ ప్రజలకు అవకాశము కల్పించినదని రాష్ట్ర రెవిన్యూశాఖా మంత్రి శ్రీ నూకలరామచంద్రారెడ్డి పేర్కొన్నారు

చేర్యాల బ్లాకుకు మొన్న బుధవారం నాడు ప్రారంభోత్సవం జరుపుతూ, అభివృద్ధి పథకాలు అమలు జరపడానికి ప్రజలుపూర్తిగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

వరంగల్ కలెక్టరు శ్రీ కె. సుబ్బారావు కార్యక్రమానికి అధ్యక్షత వహించగా బ్లాకు కమిటీ ప్రెసిడెంటు శ్రీ గోపాల్ రెడ్డి సభికులకు స్వాగతం చెప్పారు శాసన సభ్యుడు శ్రీ కమాలుద్దీన్ కూడా ఈ సందర్భములో ప్రసంగించారు.

—....—

పుట్టపర్తి మృతికి సంతాపము

హైదరాబాద్, డిసెం 23

చరిత్ర, శాస్త్రవిజ్ఞాన ఉద్యానం, తెలుగు అకాడమీ ఇటీవల నల్లకుంట యస్ వి. యి.యస్. హైస్కూలులో సమావేశం జరిపి డాక్టర్ పుట్టపర్తి శ్రీనివాసాచారి మృతికి సంతాపాన్ని ప్రకటించింది. డాక్టర్ బూర్లుల రామకృష్ణారావు అధ్యక్షత వహించారు.

ప్రొఫెసర్ యస్.కె. పిళ్ళారి, ఖాజామహమ్మద్ అహమ్మద్, కుమారి సరోజినీ నిగమ్ ఈ సమావేశములో పాల్గొన్నారు.

నేపాల్‌లో సిమెంట్ కర్మాగారం

చైనా విరమించుకోగా రష్యాసహాయంతో నిర్మాణానికి ప్రయత్నాలు

ఖాట్మాండు, డిసెం 23

నేపాల్‌లో ఒక సిమెంటు కర్మాగారాన్ని స్థాపించడానికిగాను రష్యా సహాయాన్ని నేపాల్ ప్రభుత్వం అభ్యర్థించింది.

మొదట్లో ఈ కర్మాగారాన్ని ఏర్పాటు చేయడానికి చైనా ముందుకు వచ్చిందిగాని, తర్వాత ఆ తలంపును ఉపసంహరించుకుంది. ఇలాగే మరో పేపర్ కర్మాగారము ఏర్పాటును కూడా చైనా ఉపసంహరించుకుంది. ఈ కర్మాగారాలకు అవసరమయ్యే భారీ యంత్రాన్ని కర్మాగారనిర్మాణ స్థలాలకు పడవద్వారా పంపుటకు చైనా ఉపసంహరించుకుంది.

సిమెంటు కర్మాగారం ఏర్పాట్ల పరిశీలనకు రష్యా బృందము త్వరలోనే నేపాల్‌కు రానున్నట్లు కూడా "న్యాయసందేశ్" అను వార పత్రిక వ్రాసింది.

— ....

మనదౌత్య ప్రతినిధి కూతురుపట్ల అమర్యాద

రోడేషియా హోటల్ యజమాని వర్ణవివక్షణ ఉన్మాదం

శాలిస్బరీ, డిసెం 23

తమ కూతురుపట్ల, తమ కార్యాలయంలో పనిచేసే పత్రికా వ్యవహారాల నిర్వహణ ఉద్యోగుల యెడల వర్ణవివక్షతను చూపినందుకుగాను దక్షిణ రోడేషియాకు చెందిన ఒక హోటల్ యజమానికి, కేంద్ర ఆఫ్రికా ఫెడరేషన్ భారత దౌత్యప్రతినిధి శ్రీ ఎస్. కె. విల్ఫర్డ్ నిన్న తమ నిరసనను తెలియజేశారు.

ప్రస్తుతం దక్షిణ రోడేషియాలో ఉన్న శ్రీమతి ఇందిరాగాంధీతో వర్యటించిన తరువాత, వారిద్దరూ ఆకలితో ఉండి భోజనం చేసేందుకై కైరోయి అను పట్టణంలోని ఒక హోటల్‌లో ప్రవేశించగా వర్ణ భేదంచూపి వీరికి పరామర్శని నిరాకరించబడింది హోటల్ బయటతప్ప లోపల వీరికి టీ అయినా ఇవ్వటానికి హోటల్ యజమాని అంగీకరించలేదు.

దౌత్యసిబ్బందికి చెందినవారమని వీరిద్దరూ తమ గుర్తింపు కార్డునుచూపగా అనుమతిలేనిది, లోనికిరాకుండా అపుచేసేహక్కు తనకున్నదని హోటల్ యజమాని పేర్కొన్నాడట.

అలీన దేశాల సమావేశం ఏర్పాటుపై నెహ్రూకు టిటో లేఖ

అంతర్జాతీయ ప్రణాళికా రూపకల్పనకై అత్యధిక దేశాలకు ప్రాతినిధ్యం: నాసర్ సుముఖత

న్యూఢిల్లీ, డిసెం 23

ఐక్యఅరబ్ రిపబ్లిక్ ప్రెసిడెంటు నాసర్, సింహళ ప్రధాని సిరిమావో బండారునాయకే ప్రతిపాదించిన అలీన దేశాల సమావేశం ఏర్పాటు మరియు రానున్న ఐక్యరాజ్యసమితి వ్యాపార ఆర్థికాభివృద్ధి సమావేశానికి సంబంధించిన యుగోస్లేవియా అధ్యక్షుడు మార్షల్ టిటో, ప్రధాని నెహ్రూకు పంపిన లేఖలో పేర్కొన్నట్టు రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

ఇండియాలోని యుగోస్లేవియా రాయబారి నిన్న ఉదయం ప్రధాని నెహ్రూను కలుసుకొని టిటో పంపిన లేఖను అందజేశారు.

అలీనవిధానాన్ని లక్ష్యంగా పెట్టుకొన్న దేశాల్ని కాకుండా దాన్ని ఆచరించేవాటినే ఈ సమావేశానికి ఆహ్వానించాలని యుగోస్లేవియా ప్రభుత్వము అభిప్రాయపడుతున్నట్టు తెలుస్తున్నది.

ఐతే దీనికినిజమైనఅంతర్జాతీయ ప్రణాళికను సంతరించడానికిగాను ఈ సమావేశానికి అత్యధికసంఖ్యలో దేశాలను ఆహ్వానించాలని యుగోస్లేవియా ప్రభుత్వం అభిలషిస్తున్నది. అంటే బెల్ గ్రేడ్ సమావేశములో పాల్గొన్న దేశాలే కాకుండా ల్యాటిన్ అమెరికా నుండి మరియు నూతనముగా స్వాతంత్ర్యము పొందిన పెక్కు దేశాలు ఈ సమావేశానికి ఆహ్వానించబడుతాయి.

ఈ సమావేశపు ఉద్దేశ్యాన్ని సంక్షిప్తంగా నిర్వచించాలని యుగోస్లేవియా సూచించినది. ఉత్తమస్థాయిలో అంతర్జాతీయ వాతావరణము కల్పించడమే మే ఈ సమావేశం ప్రధానోద్దేశ్యంగా యుగోస్లేవియా, ఐక్య అరబ్ రిపబ్లిక్, సింహళ దేశాలకు ఇండియా తెలియజేసినట్లు తెలుస్తున్నది. అందువల్ల నిరాయుధీకరణ, శాంతి అభివృద్ధి చెందని దేశాల ఆర్థికాభివృద్ధి వంటి ప్రధాన సమస్యలపై ఈ సమావేశము నిర్దిష్టంగా అభిప్రాయాన్ని వ్యక్తపర్చవలసిఉంది.

దేశాలమధ్యగల నిర్దిష్టమైన వివాదాలను ఈ సమావేశములో చర్చించరాదని కూడా ఇండియా సూచించింది. కారణం ఏమంటే ఏ లక్ష్యంతో ఈ సమావేశం ఉద్దేశించబడిందో అదే విఫలం కావచ్చునే అభిప్రాయపడింది.

వచ్చే ఆగస్టు లేదా సెప్టెంబరునెలకు ముందు ఈ సమావేశం జరిగే సూచనలు లేవని దౌత్యవర్గాలు తెలుపుతున్నాయి. మార్చినెలలో జెనీవాలో ఐక్యరాజ్యసమితి వ్యాపార ఆర్థికాభివృద్ధి సమావేశం ప్రారంభంకానున్నందున ఈసమావేశంలంతకుముందే జరగడం సాధ్యం కాకపోవచ్చని భావించబడుతున్నది.

ఈ సమావేశములో పాల్గొనడానికి అన్ని దేశాలూ-ముఖ్యంగా- అభివృద్ధి చెందని దేశాలూ ప్రధానాసక్తి ప్రదర్శిస్తున్నాయి.

నాసర్ సుముఖత

కొత్తగా ఆసియా, ఆఫ్రికాదేశాల "బాండుంగ్" సమావేశాన్ని ఏర్పాటు చేయాలన్న పీపుల్స్ చైనా ప్రతిపాదనను బలపర్చడమో బలపర్చకపోవడమో నిర్ణయించుకొనేముందు "అలీన"దేశాల సమావేశం ఏర్పాటుకు ప్రెసిడెంట్ నాసర్ సుముఖత ప్రదర్శిస్తున్నట్టు పరిశీలకులు అంచనా వేస్తున్నారు.

—.—

అవినీతికి మూలం పర్మిట్లు, లైసెన్సులు

ముందు ఆ పద్ధతి తొలగాలని

ఆచార్య వినోబాభావే

సర్వోదయపురి (రాయపూరు), డిసెం 23

పర్మిట్లు, లైసెన్సులు, కోటాలు మంజూరుచేసే విధానము కొనసాగుతున్నంతకాలం అవినీతిని నిర్మూలించడము సాధ్యపడదని ఆచార్య వినోబాభావే అభిప్రాయం వెల్లడించారు.

అవినీతిని కూకటి వేళ్ళతో నిర్మూలించడానికి కృతనిశ్చయంతో ఉన్నట్లు ఈమధ్య కేంద్ర హోం మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా కావించిన ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ శ్రీ వినోబాభావే మంత్రి నిజాయితీతో ఉద్దేశించినప్పటికీ అవినీతి కన్న ముందు పర్మిట్ల పద్ధతి తొలగించబడాలన్నారు.

వ్యాపారస్తులు రాజకీయ పక్షాలకు విరాళాలివ్వకుండా గ్రామదాన గ్రామాల్లోని గ్రామ సభల్లో చేరాల్సిందిగా కూడా ఆచార్య వినోబా ఉద్బోధించారు.

నిన్న ఆచార్య వినోబా ఉపన్యసించిన ప్రార్థనమహాసభకు 15 వేల మందికి పైగా హాజరైనారు. వ్యాపారస్తులు ప్రజా సంక్షేమ కార్యక్రమాల కోసం విరాళాలివ్వాలేగాని రాజకీయ పక్షాలకు విరాళాలివ్వరాదని ఆచార్యభావే అన్నారు.

కొత్త ప్రతిపక్షంగా పంజాబ్‌లో ప్రజాతంత్ర పార్టీ స్థాపన

లూధియానా, డిసెం 23

పంజాబ్ నలుమూలల నుండి వచ్చి నిన్న ఇక్కడ సమావేశమైన దాదాపు 200 మంది భిన్నవాద కాంగ్రెసు సభ్యులు తామంతాకలిసి ప్రజాతంత్ర పార్టీ అను క్రొత్త ప్రతిపక్షాన్ని స్థాపిస్తున్నట్లు ప్రకటించారు.

నిన్నటి ఈసమావేశాన

బాధగా అసహ్యంగా ఉండే

తామర నుంచి బయటపడండి!

తామర వుందేచోట అమృతాంజన్‌వారి డెర్మల్ ఆయింట్‌మెంట్‌ని మరింత త్వరగా ఉపశమనం పొందండి. తామర భయంకరమైన అంటువ్యాధి. తామర వచ్చినవారు పుపయోగించే దుస్వెన, తుండు గుడ్డ, నీళ్ళు మొదలైనవి విడిగా వుంచుకోవాలి. ఎక్కడైనా తామర వుందని తోస్తే వెంటనే అమృతాంజన్‌వారి డెర్మల్ లైలాన్ని వర్తించండి.

అమృతాంజన్ లిమిటెడ్‌వారి డెర్మల్ లైలాన్ని పసిన కాళ్ళకు, గజ్జి, దురదలకు కూడా వాడవచ్చు.

అమృతాంజన్ లిమిటెడ్ వారి **డెర్మల్ ఆయింట్‌మెంట్**

అమృతాంజన్ లిమిటెడ్

14/15, లజ్ చర్చి రోడ్డు, మద్రాసు-4
బొంబాయి-1, కలకత్తా-1, న్యూ ఢిల్లీ-1.

ప్రకటన

విషయం: పెండర్ 1964-65 సం॥నకు ప్రభుత్వ జిల్లా హెడ్‌క్వార్టర్స్ ఆస్పత్రికి ఆహార పదార్థములు మరియు కావలసిన యితర ఆస్పత్రి వస్తువుల సప్లయి - పెండర్లు పిలువబడుచున్నవి.

8 గ్రూపులలో విభజించి 1964 ఏప్రిల్ 1నుండి 1965 మార్చి 31వ తేదివరకు దిగువ నుదాహరించిన ఆహార పదార్థముల సప్లయికి 6-1-1964 సా॥ 2-0 గం. వరకు డూప్లికేట్‌లో సీల్డు టెండర్లు కోరబడుచున్నవని ఇందుమూలమున తెలుపనైనది.

టెండరు వేసేవారు: ప్రతినిత్యం సప్లయి చేయవలసిన టెండరు వేసేటట్టి పదార్థములు ప్రతిరోజు కావలసిన వాటి జాబితా కంట్రాక్టర్లకు యివ్వబడును.

గ్రూప్స్:

1. పోలీజస్ మరియు అయిల్‌మన్ స్టోర్.
2. పాలు, పెరుగు, వెన్న.
3. బ్రెడ్, బన్, బిస్కట్లు.
4. మాంసం, గ్రుడ్లు, కోళ్ళు, చేప మొ॥
5. పండ్లు.
6. కూరలు.
7. ఐస్ ఫ్రేరేటెడ్ వాటర్.
8. బొగ్గు, వంటచెరకు.

టెండర్లు సూపరింటెండెంట్ మరియు జిల్లా వైద్యాధికారిచే తమ టెండర్లు అంగీకరించు ఆఖరు తేదీన సా॥ 2-0 గం॥ హాజరుకాదలచిన టెండర్‌దార్ల సమక్షంలో తెరువబడును.

ప్రతి గ్రూపు కొరకు కావలసిన ఫారములు ప్రతి సెట్‌కు రు. 5/- చెల్లించి డి. ఎమ్. ఒ. కార్యాలయం ఆదిలాబాద్‌నుండి నిర్ణీత ఫారములు పొంది టెండర్లు పంపవలెను. రుసుమును విడి చలాన్‌లతో రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా లేక ప్రభుత్వ ట్రెజరీలలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పేర "XXIII మెడికల్ మిస్‌లేనియస్" అకౌంట్ వద్దుక్రింద చెల్లించి చలాన్‌ను ఆస్పత్రియందు చూపి పొందవచ్చును. టెండర్ ఫారములు ఇచ్చునపుడు ప్రతి సెట్‌కు 10 న. పై. సేల్స్‌టాక్స్ వసూలుచేయబడును.

కావలసిన వస్తువుల షెడ్యూలు, టెండర్లు, టెండర్ ఫారములు నిబంధనలను స్వయంగా దరఖాస్తుపంపే యెడల యీ ఆస్పత్రి సూపరింటెండెంట్ నుండి పొందవచ్చును.

డా॥ ఎమ్. హమీదుల్లాబేగ్, ఎం. బి. బి. ఎస్.
జిల్లా వైద్యాధికారి మరియు సూపరింటెండెంట్
ఆదిలాబాద్.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్

డెహరాడూన్ రాష్ట్రీయ ఇండియన్ మిలిటరీ కాలేజి (పూర్వపు సైనిక్‌స్కూల్) లో ప్రవేశపరీక్షలు హైదరాబాద్- (ఆం. ప్ర.) యందు 1964 ఫిబ్రవరి 20, 21 తేదీల్లో నిర్వహించబడును.

డెహరాడూన్ రాష్ట్రీయ ఇండియన్ మిలిటరీ కాలేజిలో బాలుర ప్రవేశమునకు రాబోవు పరీక్షలు హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమీషన్ కార్యదర్శిచే హైదరాబాద్ నందు 1964 ఫిబ్రవరి 20, 21 తేదీలలో నిర్వహించబడునని ఇందుమూలమున తెలుపనైనది. వ్రాత మరియు మౌఖిక రెండు పరీక్షలు యీ పరీక్షలో వుండును.

తమ తల్లి దండ్రులు లేక గార్డియన్స్ ఆంధ్రప్రదేశ్‌లో మామూలుగా నివసించునట్టి అభ్యర్థులనుండి నిర్ణీతఫారములలో (డూప్లికేట్‌లో) దరఖాస్తులను, కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమీషన్ హైదరాబాద్‌కు కోరబడిన సర్టిఫికెట్లతో 15-1-1964 లోపున అందజేయవలెను. రాష్ట్రీయ ఇండియన్ మిలిటరీ కాలేజీలో ప్రవేశం పొందదలచిన అభ్యర్థులు 1-7-1964 కు 11 సం॥ తక్కువలేనట్టియు 12 సం॥ నిండనట్టియు వయస్సు కలిగి యుండవలెను. వయఃపరిమితిలో సడలింపులేదు. నిమ్నజాతులు, కొండతరగతుల అభ్యర్థులకు రాష్ట్రీయ ఇండియన్ మిలిటరీ కాలేజీలో వున్నట్టి రుసుము రు. 1,500/- లకు బదులు సంవత్సరానికి రు. 750/- రేటుకు తగ్గించనైనది.

దరఖాస్తు ఫారములు, శిక్షణకోర్సుకు సంబంధించిన ఇతరవివరములు ప్రశ్నపత్రముల నమూనాలను రిక్విజిషన్‌పైన కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ జూబ్లీహిల్స్, హైదరాబాద్ నుండి పొందవచ్చును.

వాణిజ్య సమాచారాలు

మెసర్స్ కల్యాణసూర్యనారాయణ

ఉప్పుగంజ్ అండ్ కమీషన్ ఏజంటు

నెం. 41412 (42232)

హైదరాబాద్, డిసెంబరు 23

(క్వింటల్ ధరలు)

(క్వింటల్ అంటే 100 కిలో గ్రాములు)	
పాలాకులుబియ్యం	55-00 56-50
సుజ్జలు	57-00 58-00
19 నెంబర్లు	56-00 59-00
కొడ్డుబియ్యం	53-00 54-00
బసంగి	52-00 54-00
నానకరాంలు	58-00 61-00
బంగారు తీగెలు	70-00 76-00
కొత్తబియ్యం	49-00 52-00
24 నెంబర్లు	74-00 77-00
ఎస్.కె.కె. బియ్యం	71-00 73-00
కొత్త సాంబర్లు	59-00 65-00
పాతసాంబర్లు	71-00 80-00
కుసుమబియ్యం	65-00 66-00
పచ్చకొన్నలు	85-00 86 00
చట్టికొన్నలు	86-00 88-50
తెల్లకొన్నలు	43-00 45-00
పసుపు	155-00 172-0
కందులుపెద్దవి	64-00 65-50
కందులుచిన్నవి	57-00 58-15
మినుములు	58-00 63-0
పెసగలు	56-00 57-0
పెసలు	56-00 62-0
ఉలవలు	27-00 31-0
తెల్లం	69-00 77-0
మిరపకాయలు	100-00 185-0
చింతపండు	38-00 46-0
వుల్లిగడ్డ	24-00 30-0
యెల్లిగడ్డ	73-00 95-00
తెల్లనువ్వులు	110-00 125-0
ఆముదాలు	
ధనియాలు	78-00 90-00
కుసుమలు	49-00 52-00

హైదరాబాద్-ఎ

బుధవారం డిసెంబరు 25

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం కార్యక్రమ వివరణ, 6-40 ఆం-వా, 6-45 భక్తిరంజని, 6-55 సూక్తిముక్తావళి 7-00 తె-వా, 7-15 శాంతాసు బ్రహ్మణ్యం 7-45 అంగోని మాత్యుస్: వయొలిన్ 8-00 ఆం-వా, 8-15 క్రిస్‌మస్ పాటలు 8-30 మండా బలరామశర్మ: వేణువు: 9-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము విజయవాడను డి కేలే), 1-00 మహిళా సమాజం 1-30 అంగోని మాత్యుస్: వయొలిన్ 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 హైదరాబాద్ బి వలె, 2-10 ఉ-వా, 2-20 హైదరాబాద్ బి వలె, 2-30 ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ప్రస్తుతాంశం, 6-20 కన్నడ శ్రోతలకు 7-00 తె-వా, 7-15 క్రిస్‌మస్ గీతి (హిందీ), 7-30 హైదరాబాదు బి వలె, 8-30 ఢిల్లీనుండి కేలె, 8-45 భక్తి సంగీతం, ఎ. మృదులాశిని ఆర్. జానకీదేవి, కె. శాంత 8-55 ప్రస్తుతాంశం, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 ప్రకటింపబడును 9-45 నాటిక (ఉర్దూ), 10-15 హైదరాబాదు బి వలె, 10-30 ఆం-వా, 10-35 హైదరాబాద్ బి వలె, 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

హైదరాబాద్-బి

కడప

252.1 మీ (1190 కిలోసై)

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై)

సా॥ 6-00 నుండి రా॥ 9-30 వరకు (హైదరాబాద్-మాతమే)

89.42 మీ (3355 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ. వలె, 7-45 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

8-00 హైదరాబాదు ఎ వలె, 9-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

(హైదరాబాద్ మాతమే)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె, 2-00 వాతావరణ సూచన, శాంతాసు బ్రహ్మణ్యం 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాదు ఎ వలె 6-2) గ్రామస్థుల కార్యక్రమము. ప్రకటనలు, ధరలు, వాతావరణం 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 8-55 హైదరాబాద్ ఎ వలె, 9.15 ఇండియా-వైనాభూతం, 9-25 విరామ సంగీతం, 9-30 సంగీతోత్సవము (మద్రాసునుండి రిలే), 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

హైదరాబాదు-సి

245.9 మీ (1220 కిలోసై)

వివిధభారతి (రిలే)

విజయవాడ

357.1 (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 ప్రసార విశేషాలు, 6-40 ఆం-వా, 6-45 భక్తిరంజని: (హైద్రాబాదు నుండి కేలే), 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 చతురంగ కదంబ కార్యక్రమము, 7-30 అన్నవరపు రామస్వామి: వయొలిన్, 8-00 ఆం-వా, 8-15 క్రిస్‌మస్ పాటలు [హైదరాబాదు నుండి రిలే],

ఇలాతిపల్కు పెద్దది	95-00 97-00
ఇలాతిపల్కు సం॥1కి	70-00 75-00
బన్సిగోధుమలు	62-00 67-00
శర్బతిగోధుమలు	55-00 61-00
కందిపప్పు పెద్దది	93-00 95-00
కందిపప్పు చిన్నది	87-00 90-00
సెనగపప్పు	64-00 68-00
మినుపపప్పు	83-00 84-00
పెసరపప్పు	78-00 80-00
పల్కునూనె 10కిలో	17-44 17-50
కల్నిపిండి	24-00
ప్రత్తిగింజలు	33-00 35.00

దేశాభివృద్ధికి ప్రజలనిర్విరామ శ్రమ

మంధనిలో మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి ఉద్బోధ

(గోలకొండ పత్రిక విలేఖరి)

మంధని, డిసెంబరు 23

"ప్రభుత్వమే తోడ్పడునువెచ్చించి ప్రజాభివృద్ధి కార్యాలను చేపట్టుతున్నది. కాని ప్రజలందరూ తమ తమ బాధ్యతలకనుగుణంగా కష్టించి పని చేస్తేతప్ప దేశం అభివృద్ధికాదజాలదు" అని రాష్ట్ర రెవిన్యూశాఖామాత్యులు శ్రీనూకల రామచంద్రారెడ్డి మంథెన సమితిలోని ముత్తారం గ్రామములో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనాలకు ఈనెల 17 వ తేదీన శంకుస్థాపన గావిస్తూ ప్రజలనుద్బోధించారు.

మంథెన నియోజక వర్గ ప్రతినిధులును, రాష్ట్ర న్యాయ, సమాచార శాఖామాత్యులు అగు శ్రీ పి వి నరసింహారావు ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

ఉభయ మంత్రులకూ మంథెన లోనూ, దర్యాపురం, కేశనపల్లి గ్రామాల్లోనూ, ముత్తారంపంచాయతీ కేంద్రంలోనూ ప్రజలు ఘనమైన స్వాగతమిచ్చారు. ముత్తారం గ్రామములో ఆరోగ్య కేంద్రం ప్రక్కనే ప్రత్యేకంగా ఏర్పరచిన విశాలమైన మంటపంలో ఈ ఉత్సవం ఏర్పాటైంది.

శ్రీ నూకల రామచంద్రారెడ్డి పగలిక్కడికి రాగానే, వేదోక్తపూజా విధి ప్రకారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మంగళతూర్య నాదాలమధ్య శంకుస్థాపన గావించారు. అటు తరువాత జరిగిన బహిరంగ సమావేశంలో ముత్తారం పంచాయతీ సర్పంచు శ్రీ శ్రీనివాసరావు మంత్రికి సన్మాన పత్రం సమర్పించారు. మంథెన పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ పి.కిషన్ రావు మంథెన పంచాయతీసమితికార్యకలాపాలను, సాధించిన అభివృద్ధినీ విపులముగా సమీక్షించి వెనుకబడ్డ ప్రాంతమైన ఈ సమితి అవసరాలను రెవిన్యూ మంత్రికినివేదించారు.

రానికి సమాధానముగా శ్రీ నూకల రామచంద్రారెడ్డి "ఇక్కడ ఉన్న సమస్యలే భారతదేశ మంతటా ఈన్నాయి. ప్రభుత్వం ప్రజలకు విద్యా, వైద్య, ఆరోగ్య, ఉద్యోగాది వసతులు కల్పించాలనే సంకల్పించి అమలు జరుపుతున్నది. రోడ్లు, నీటి వనరులూ నిర్మిస్తూనే ఉన్నది. కొత్త కొత్త పరిశ్రమలను నెలకొల్పి ప్రజల అవసరాలను తీరుస్తూ ఉన్నది. క్రమక్రమంగా దేశమందలి ప్రజలనందరినీ బీదతనాను డి, అనారోగ్యం, అజ్ఞానములనుండి తొలగిస్తున్నది. పైవారిని నాల్గుమెట్లు క్రిందికి దింపితే, క్రింది వారిని పదిమెట్లు పైకితీసుకొని వెళ్ళేందుకు ప్రయత్నిస్తున్నది. కాని ఈ మొత్తం కార్యక్రమానికి ఎక్కువ ధనమూ, కాలమూ కావాలి. ప్రజలు అతదాకా ఊరికే ఉండక కష్టించి ఎక్కువ పంటలు పండించాలి. చిన్న చిన్న పరిశ్రమలను సాగించాలి. బాలబాలికలకు విద్య నేర్పించాలి. హక్కులతోబాటు బాధ్యతలు కూడా ఉన్నాయని గుర్తించాలి" అని ఉద్బోధించారు.

జిల్లా పరిషదధ్యక్షులు శ్రీ విజయరంగారావు కూడా మాట్లాడారు. అధ్యక్షత వహించిన శ్రీ పి.వి. నరసింహారావు మాట్లాడుతూ "ఈ ప్రాంతం అర్థికంగా చాలా వెనుకబడియున్నదనీ రాకపోకల సౌకర్యాలు లేనందు వల్ల నియమింపబడ్డ ఉద్యోగులు, డాక్టర్లూ మున్నగువారు ఇక్కడికి రావడానికి సంసిద్ధులుగా లేరనీ, కాబట్టి రాకపోకల సౌకర్యాలైన రోడ్లను చేసేందుకు రెండు లక్షల రూపాయలు ఖర్చుచేయడము జరిగిందనీ, ఇంకా ఎక్కువగా కూడా ముస్తుందు లభిస్తుందనీ, వచ్చే ఉద్యోగులతో ప్రజలుసహకరించి వారికి సౌకర్యాలు ఒనగూర్చవలసి ఉన్నదనీ, తమ నియోజక వర్గమైన మంథెన తాలూకాభివృద్ధికై తాము అన్ని విధాలా కృషి సల్పుతున్నామనీ శ్రీ రామచంద్రారెడ్డిగారు కూడా ఈ తాలూకాపై శ్రద్ధవహించియేఉన్నారనీ" అన్నారు.

సమితి అధ్యక్షులు శ్రీ పి. కిషన్ రావు కృతజ్ఞతలతో సమావేశం ముగిసింది.

అల్లాదుర్గం పంచాయతీ సమితిబడ్జెట్ ఆమోదం

మెదక్, డిసెంబర్ 23

మెదక్ జిల్లా అల్లాదుర్గ పంచాయతీ సమితి 1964 - 65 సంవత్సరంబడ్జెటు ఇటీవల జరిగిన సమితి సమావేశంలో పరిశీలించబడింది. వ్యవసాయాభివృద్ధి పథకం సంరక్షణలకు గాను రూ॥22 వేలు ప్రత్యేకించబడినవి. రాకపోకల సౌకర్యానికి, రూ॥ 48,750 మైనర్ ఇరిగేషన్ కార్యకలాపాలకు రూ॥ 25వేలు, గ్రామీణ నీటి సరఫరా పథకానికి రూ॥ 33,100 ప్రజారోగ్యానికి రూ॥ 22,400 గ్రామీణ పరిశ్రమలకు 13 వేల రూపాయలు కార్యాలయం, నిల్వగృహ భవనాల నిర్మాణానికి గాను రూపాయలు ఒకలక్ష 25వేలుబడ్జెట్‌లో ప్రత్యేకించ బడినవి.

తుంగభద్ర దిగువ కాల్వ ఆయకట్టుదార్ల మహాసభ

మంత్రులు సుబ్బారెడ్డి, రామచంద్రారెడ్డి, బలరామిరెడ్ల ప్రసంగాలు

(స్వ. వి.)

కర్నూలు, డిసెంబరు 23

"తుంగభద్ర దిగువకాలువ క్రింద 36వేల ఎకరాలకంటే ఎక్కువభూమిని ఆయకట్టులో చేర్చుటకు వీలులేదనీ అయితే ఆయకట్టు అభివృద్ధి కొరకు తగిన చర్యలు తీసుకొంటామనీ. పెనాల్టీల విషయములో ప్రతిసమితి స్థాయిలో ప్రత్యేక సంఘమును స్థాపించి ఆయకట్టుదార్ల ప్రతినిధులతో చర్చించుటకు వీలుకలిగిస్తాననీ" గత శుక్రవారమునాడు ఆదోనిలో జరిగిన తుంగభద్ర దిగువ కాలువ ఆయకట్టుదార్ల మహాసభలో రాష్ట్ర నీటిసరఫరా విద్యుచ్ఛక్తి మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి తెలిపారు.

తర్వాత రెవిన్యూమంత్రి శ్రీనూకల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ పెనాల్టీల విషయములో 15 సెప్టెంబరు 15 వరకు దరఖాస్తులు పెట్టుకొనుటకు గడువు ఉన్నదని జాయింటు పట్టాల విషయములో ప్రభుత్వము విభజన చేయాలని ఆలోచిస్తున్నదని ఆంధ్ర ప్రాంతములో దాదాపు 12 లక్షల జాయింటు పట్టాలు కలవని. 40 సబ్ డివిజనులద్వారా దాదాపు రూ. 1.50 కోట్లు ఖర్చు అవుతుందనీ తెలిపారు.

తదుపరి వ్యవసాయశాఖామంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డి మాట్లాడుతూ తుంగభద్ర దిగువకాలువ క్రింది వుండే నల్ల రేగడి భూములలో ఉప్పు పొంగడమువల్ల పంటలు నాశన మౌతున్నాయని తెలిసి వ్యవసాయ శాఖవారు తీవ్రముగా పరిశోధన చేస్తున్నారనీ దీనికి రెండు సవత్సరాల కాలము పట్టవచ్చునని మంచి విత్తనాలలోసము కర్నూలు జిల్లాలోని తుగడెంచగ్రామములో 16,000 ఎకరాల భూమిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విత్తనాల క్షేత్రాలను ఏర్పాటు చేశారనీ తెలియజేశారు.

తుంగభద్ర దిగువ కాలువ ఆయకట్టుదార్ల మహాసభ ఆదోని ద్వారక సినిమాహాలులో జిల్లాపరిషత్తు అధ్యక్షుడు శ్రీ మద్దూరు సుబ్బారెడ్డి అధ్యక్షతన జరిగింది. మహాసభకు దాదాపు 500 మంది ప్రతినిధులు హాజరైనారు. వారిలో రెవిన్యూబోర్డు సభ్యుడు శ్రీ ఎ. టి. రాజు, రాష్ట్ర వ్యవసాయ శాఖాధికారి శ్రీ డి. విశ్వనాథరెడ్డి, చీఫ్ ఇంజనీరు శ్రీ ఎం.వి. రహిమాన్, జిల్లాకలెక్టరు శ్రీ ఎస్. ఎ. ఖాదర్ తుంగభద్ర కాలువ ప్రాజెక్టు ప్రత్యేకాధికారి శ్రీ వెంకటాచలం శాసన సభ్యులు శ్రీయుతులు టి. కె. ఆర్. కర్ణ, పెద్ద. సీతారామిరెడ్డి, పి. బి. సత్యనారాయణరాజు, ఎం. లక్ష్మీకాంతరెడ్డి, వై. వీరభద్రగౌడు, నీలంరామచంద్రయ్య సమితిఅధ్యక్షులు శ్రీయుతులు ఎస్. రఘురామిరెడ్డి (కర్నూలు) టి. జి. కృష్ణమూర్తి (ఆదోని) పెద్ద. లింగారెడ్డి (ఆలూరు) కె. సి. తిమ్మారెడ్డి (ఆస్పరి) కె. పార్వతిరెడ్డి [దేవనకొండ] కె. హనుమంతరెడ్డి (ఎమ్మిగనూరు) కర్నూలు, ఆదోని రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్లు శ్రీ టి. జి. ఎల్. తిమ్మయ్యశెట్టి ఇంకా చాలమంది పాల్గొన్నారు.

ప్రారంభములో శ్రీ కె. సి. తిమ్మారెడ్డి స్వాగతము తెలుపుతూ దాదాపు పదకొండు తీర్మానాలను ప్రతిపాదించినారు. ఆ తీర్మానాలపై చాల మంది రైతులు మాట్లాడినారు.

జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ మద్దూరు సుబ్బారెడ్డి మాట్లాడుతూ రైతులు విత్తనాలు వేసినప్పుడుగాని లేక పంటలు పండుటకు ప్రారంభమైనప్పుడు కాలువ గండ్లు పడుటవల్ల పంటలు నష్టమవుతున్నదని సంవత్సరానికి 4, 5 మార్లు కాలువ తెగుతుందని కూడా తెల్పారు. ఈ విషయములో ప్రభుత్వము కాస్త శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.

అనంతపురంలో పారిశ్రామిక క్షేత్రం

డా॥ లక్ష్మీనర్సయ్యచే ప్రారంభోత్సవం

అనంతపురం, డిసెం 23

ప్రభుత్వ సహాయంతో నెలకొల్పిన ప్రైవేటు పారిశ్రామిక క్షేత్రానికి గత శుక్రవారంనాడు రాష్ట్ర పరిశ్రమల మంత్రి డా॥ యమ్. యన్. లక్ష్మీనర్సయ్య ప్రారంభోత్సవం జరిపారు. గ్రామీణ పారిశ్రామిక మండలి అధ్యక్షుడు శ్రీ చిదంబర్‌రెడ్డి కార్యక్రమానికి అధ్యక్షత వహించారు.

పరిశ్రమలకుధనం వెచ్చించటానికి ఎవరైనా ముందుకు వచ్చినట్లయితే అన్నివిధాల ప్రభుత్వంనుండి సహాయం లభించగలదనీ ముడిసరుకులు సమకూర్చుకొనేందుకు యంత్రపరికరాలు దిగుమతిచేసుకొనేందుకు, తోడ్పడుతూ లైసెన్సులనుకూడా ప్రభుత్వము మంజూరు చేయగలదని శ్రీ లక్ష్మీనర్సయ్య ఈ సందర్భంలో పేర్కొన్నారు. స్వాగతపత్రం సమర్పించారు.

గ్రామీణ పారిశ్రామికాభివృద్ధికి కేంద్రప్రభుత్వం కేటాయించిన 20 లక్షల రూపాయలు సక్రమంగా ఉపయోగించుకునేందుకు ధనవంతులు పారిశ్రామికరంగంలో వెచ్చించేందుకై ముందుకు రావాలని పరిశ్రమలశాఖాధికారి శ్రీ బట్స్, శ్రీ చిదంబరరెడ్డి విజ్ఞప్తి చేశారు.

జోహరాపురానికి మంచినీటి సరఫరా

రాష్ట్ర మంత్రులకు మెమోరాండం

(స్వ. వి.)

కర్నూలు, డిసెంబరు 23

"ఆలూరు తాలూకా జోహరాపురము గ్రామములో మంచినీటి సరఫరాకు ప్రభుత్వము వెంటనే చర్యలు తీసుకోవాలని" ఆ గ్రామ పంచాయతీ బోర్డు అధ్యక్షుడు శ్రీ డి. హనుమారెడ్డి మొన్న రాష్ట్రమంత్రులు శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి, ఎన్. రామచందారెడ్డి, ఎ. బలరామిరెడ్డిగార్లకు ఒక వినతి పత్రాన్ని ఆదోనిలో సమర్పించారు.

ఆ వినతి పత్రములో ఇలా ఉన్నది. ఆ గ్రామజనాభా 5వేలు కలదని ప్రభుత్వానికి 75 శాతము గ్రాంటుగాను, 15 శాతము ఋణముగ, 10 శాతము పంచాయతీ భరిస్తుందని ఇదివరలో తెలుపుకున్నాము మంచినీటి పథకనిర్మాణానికి రూ. 7.5లక్షలు ఖర్చు అవుతుంది. ఈ విషయములో జిల్లా పరిషత్తుకూడా బలపరచినట్లు వ్రాయబడింది.

మంత్రుల గౌరవార్థమై మాజీ శాసనసభ్యుడు శ్రీ హెచ్. రామలింగారెడ్డి అల్పాహార విందు చేశారు.

ఆదిలాబాదుకు సంచార క్షయ చికిత్సా కేంద్రం

హైదరాబాదు, డిసెం 23

ప్రజలు 25 వేల రూపాయలు విరాళంగా ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లయితే ఆదిలాబాదు జిల్లాకు సంచార క్షయరోగ చికిత్సా కేంద్రం లభించగలదు. ఈ విషయాన్ని జిల్లా వైద్య శాఖాధికారి శ్రీ మిర్జా హమీదుల్లా బేగ్ ఇటీవల కడంలో జరిగిన జిల్లా సమన్వయసంఘ సమావేశంలో వెల్లడి చేశారు.

ఈ కేంద్రానికి సుమారు రెండు లక్షల రూపాయల ఖర్చు అంచనా వేయబడినదనీ, మిగతా డబ్బు ప్రభుత్వం సర్దగలదని శ్రీ బేగ్ తెలియజేశారు.

సమావేశానికి జిల్లాకలెక్టరు శ్రీ నరసింగరావ్ అధ్యక్షత వహించారు. వెనుకబడిన ప్రజల ప్రయోజనార్థము ఈ అవకాశాన్ని జారవిడువవద్దని కలెక్టరు ఈద్బోధించారు.

నగరంలో నేడు

విశ్వకవి రవీంద్రనాథ్‌టాగూరు మునిమనుమరాలు, ప్రసిద్ధ నర్తకి రీతాదేవి సాయంత్రం 6-30 నుండి 7-30 గంటల వరకు రవీంద్రభారతిలో కథాకళి, భరతనాట్యం కూచిపూడి నృత్య ప్రదర్శన లిస్తారు. విశ్వకళా ఇంటర్‌నేషనల్ ఇంటర్‌నేషనల్ వారేర్పాటు చేసిన ఈ ఉచిత ప్రదర్శనానికి సంగీత, నృత్యకళా ప్రియులందరూ హాజరు కావచ్చు. అవసరమనుకుంటే రవీంద్రభారతి నుండి ఆహ్వానాలుకూడా పొందవచ్చు.

నేటి రాత్రి

అంజలీ పిక్చర్స్

సువర్ణసుందరి

(కొత్త ప్రింటు, తెలుగు)

తా: నాగేశ్వరరావు, అంజలీదేవి, రేలంగి, రాజసులోచన.

ప్యారడైజ్-సికింద్రాబాద్

ఆటలు: 6-00, 9-30.

—ఫ్రమియా రిలీజ్.

6వ సంయుక్త వారం

నసీర్ హుసేన్స్ సంగీతమయ చిత్రం:

ఫిర్ వొహిదిల్ లాయూహా

(ఈస్టుమన్ కలర్)

తా: జాయ్‌ముఖర్జీ, ఆషాపారిఖ్.

రచన, నిర్మాణం. దర్శకత్వం: నసీర్ హుసేన్.

సంగీతం: ఒ. పి. నయ్యర్. పాటలు: మజ్రూ.

రాయల్ **నటరాజ్**

హైదరాబాద్ సికింద్రాబాద్

ఆటలు: 3-00, 6-15, 9-30

—శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్.

39 వ..... వారం.....!

రాహత్

2, 6, 9-45

—ఫ్రమియా విడుదల.

16 వ వారం!

విఠల్ ప్రొడక్షన్స్:

గురువును మించిన శిష్యుడు

సుభాష్- ముషీరాబాద్

విజయలక్ష్మి- అమీర్‌పేట్

ఆటలు: 6-00, 9-30

2వ వారం!

ప్రభాత్-నిజామాబాద్

—పూర్ణా విడుదల.

నేటి రాత్రి

ఇగాన్ మీరోచిత చారిత్రాత్మక గాథాచిత్రం

రామ్సే ప్రొడక్షన్స్ (ఇండియా) సమర్పించు:

రుస్తుమ్ షోరాబ్

దర్శకత్వం: విక్రమ్ బేదేకర్

సంగీతం: ఎఫ్. యు. రామ్సే

తా: పృథ్వీరాజ్, సురయ్యా, ప్రేమ్‌నాథ్, సజ్జన్, ఆజాద్, హీరాలాల్, భద్రిప్రసాద్.

ప్యాలెస్ **అలంకార్**

హైదరాబాద్ సికింద్రాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30.

-కపూర్‌చంద్ అండ్ బ్రదర్స్ రిలీజ్

10 వ వారం!

సాధనవారి

తోబుట్టువులు

సావిత్రి, జమున, జగ్గయ్య, కాంతారావు.

సాగర్-హైదరాబాద్

2-00, 6-00, 9-30.

శ్రీశాయ్‌టాకీస్- బొల్లారం

ఆటలు: 6-00, 9-30

అంజలి = సికింద్రాబాద్
బసంత్ = హైదరాబాద్

పాచకళ్లనోటిదాడు రాజన్న
పాచకతోనదెబ్బతిన్నాడు
కంకుబట్టు (ధర్మజుడు)
పాచకతోనే ప్రారంభమైంది
మహాభారతగాథ నర్తనశాలలో
పాచకవేషధారియుడు సైరంధ్రి
వేషంలోకి చేరుకున్న
సంహారం చూడండి

'నర్తనశాల'

ప్రతిరోజు 3 ఆటలు:

2-30, 6-15, 9-30.

4 వ సంయుక్త వారం

సింధూర్ పిక్చర్స్ వారి:

చిత్తూర్ రాణి పద్మిని

తా: శివాజీగణేశన్, వైజయంతిమాల, రాగిణి, హెలెన్, నంబియార్.

దర్శకత్వం: చిత్తపు నారాయణమూర్తి.

కమల్-హైదరాబాద్ **రాజేశ్వర్**-సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-00.

—వాణీ ఫిల్మ్స్ విడుదల.

కాంగ్రెసులో ముఠా తత్వాలకు స్వస్తి చెప్పాలని మొరార్జీ హితబోధ

హైదరాబాద్, డిసెం. 23

దేశార్థికాభివృద్ధికి ఉద్దేశించిన ప్రణాళికా పథకాలను అమలుపర్చడంలో నిర్మాణాత్మకంగా కృషిచేస్తూ సహకరించాలని మాజీ కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయి కాంగ్రెసు వాదులకు విజ్ఞప్తి చేశారు.

హైదరాబాద్ నగర కాంగ్రెసు సంఘం ప్రతాపగిర్జీ కోటలో ఏర్పాటు చేసిన జటనగరాలలోని కాంగ్రెసు కార్యకర్తల సమావేశములో నిన్న ఉదయం ప్రసంగిస్తూ పైవిధంగా అన్నారు. ఈసమావేశానికి ముఖ్యమంత్రి శ్రీనీలం సంజీవరెడ్డి, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య, ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, విద్యామంత్రి శ్రీపి.వి.జి. రాజు, మద్యనిషేధం మంత్రి శ్రీ యమ్.ఆర్ అప్పారావు, మున్సిపల్ మంత్రి శ్రీ ఆలపాటి వెంకటామయ్య ఇతర కాంగ్రెసు నాయకులు హాజరయినారు.

కాంగ్రెసు విధానాలనూ, కార్యక్రమాన్ని అవగాహన చేసుకోవడము కాంగ్రెసు వాదుల విధి అని శ్రీ దేశాయి అన్నారు. కాంగ్రెసులోఉన్న ముఠాల విషయం ప్రస్తావిస్తూ, వాటికి యెంత త్వరగా స్వస్తి చెప్పితే అంతబాగా పని సాగుతుందని అన్నారు. ప్రజల జీవన స్థాయిని పెంచడానికి కాంగ్రెసు సంస్థ ఒక్కటే తగినదని కూడా చెప్పారు. ఈ దేశంలో వేళ్లుపాదుకున్న కులతత్వాన్ని లేదా కమ్యూనలిజాన్ని చూసి ప్రజలు భీతహులు కారాదని శ్రీ దేశాయి ఉద్బోధించారు. వాటికి భవిష్యత్తు లేదని తేల్చివేశారాయన.

కామరాజ్ పథకాన్ని ప్రస్తావిస్తూ, తగు ఫలితాలు సాధించడానికి దానికి మరికొంతకాలం పట్టుందని దేశాయి అన్నారు. సంస్థాగతమైన కృషి చేయడానికి ఇప్పటికే చాలామంది కాంగ్రెస్ వాదులు అధికారానికి స్వస్తి చెప్పవలయటికి వచ్చారని చెప్పారు. దేశములో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలంటే, ప్రజలకు సేవచేయాలంటే కాంగ్రెసు సంస్థను పటిష్ఠంచేయవలసిన సమయం ఆసన్నమైనదని ఆయన అన్నారు.

హ్యూమానిటీస్ అకాడమీ స్థాపనకు సంకల్పం

దక్కన్ గోష్ఠిలో విద్యా మంత్రి శ్రీ పి.వి.జి. రాజు వెల్లడి

హైదరాబాద్, డిసెం 23

భారతీయ సమస్యలను అధ్యయనం చేయవలసిన ఆవశ్యకతను ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. చంద్రారెడ్డి నిన్న ఇక్కడ పేర్కొన్నారు. ఉస్మానియా ఆర్ట్సు కళాశాలలో దక్కన్, ఆర్థిక, సాంఘిక, సాంస్కృతిక చరిత్రపై జరిగిన గోష్ఠికి ప్రారంభోత్సవం చేస్తూ ప్రజలమధ్య భావసమైక్యత ఏర్పడాల్సిన ఆవశ్యకతను గట్టిగా చెప్పారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయము, ఆజాద్ ప్రాచ్యపరిశోధనా సంస్థ, మరియు ఉస్మానియా గ్రాడ్యుయేట్ల సంఘంసహకారంతో ఈగోష్ఠిఏర్పాటు చేయబడినది. ఆసియా వ్యవహారాల పరిశీలక సంస్థ అధ్యక్షుడూ. రాష్ట్ర విద్యామంత్రి అయిన శ్రీ పి.వి.జి. రాజు ఈగోష్ఠికి అధ్యక్షత వహించారు. ఉస్మానియా ఉపాధ్యక్షులు డాక్టర్ డి.ఎస్. రెడ్డి, వివిధ శాఖాధిపతులు, విద్వాంసులు ఈ గోష్ఠికి హాజరైనారు.

ప్రపంచంలోని వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన విద్వాంసులు పర్యవసరం అభిప్రాయాలను అభివ్యక్తీకరించుకోవడానికి ఈ గోష్ఠి ఒక సదవకాశం కలిగిస్తుందన్న ఆశాభావాన్ని శ్రీ చంద్రారెడ్డి వెలిబుచ్చారు. అధికార, అనధికార పరిశోధనా సంస్థల మధ్య ఒక సంబంధాన్ని కూడా ఈగోష్ఠి కుదుర్చగలదన్నారాయన.

వివిధ సంస్కృతులకు కూడలి ప్రాంతముగా దక్కన్‌ను అభివర్ణిస్తూ ఈ దృష్టితోదక్కన్ నిర్వహించినపాత్రను ఈ గోష్ఠికి హాజరవుతున్నవారు పరిశీలించగలరని ఆయన అన్నారు. "శాతవాహనకాలం నాటి ఆర్థిక, సాంఘిక పరిస్థితులను పరిశీలించాలని కూడా ఆయన చెప్పారు.

ప్రస్తుతంవున్నట్టి సంగీత,సాహిత్య, నాటక మరియు సైన్సు అకాడమీలకు అదనముగా హ్యూమానిటీస్ అకాడమీ ఏర్పాటు చేయడానికి సంకల్పించబడిందని విద్యామంత్రి శ్రీ పి.వి.జి. రాజు అన్నారు. కార్యదర్శి శ్రీ వి.కె. బాబా కృతజ్ఞతలు తెల్పారు.

ఈ హ్యూమానిటీస్ అకాడమీనాల్గవ ప్రణాళికాకాలంలో నెలకొల్పబడగలదని మంత్రి శ్రీరాజు తెలియజేశారు. అప్పుడు ఇది రాష్ట్రంలో ఐదవ అకాడమీ కాగలదు.



పండవ అఖిల భారత మద్యనిషేధ కార్యకర్తల సభలకు ఈ నెల 21 న ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి హైదరాబాదులో ప్రారంభోత్సవం చేశారు. ఈ చిత్రంలో కేంద్ర మాజీ ఆర్థిక మంత్రి శ్రీ మురార్జీ దేశాయి ప్రసంగిస్తుండటాన్ని చూడవచ్చు.

ఉన్నిదుస్తుల ఎగుమతి

ఎక్సైజుపన్ను ముదరా సౌకర్యం విస్తరణ

న్యూఢిల్లీ, డిసెం 23

భారతదేశంనుంచిఎగుమతిచేసేఉన్ని బనీన్‌లు, మేజోళ్ళు, మఫ్లర్లు, టోపీల తయారీలో వుపయోగించే సరుకులలో ఎక్సైజుపన్ను విధించబడే వాటికి ఎక్సైజుపన్నుకు ముదరాను 1963డిసెంబరు 1 వ తేదీనుంచీ యివ్వడానికి భారతప్రభుత్వం నిర్ణయించిందని కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ నేడొక ప్రకటనలో తెలియచేసింది.

ఎక్సైజుపన్ను ముదరాహక్కుతో ఆ సరుకులను ఎగుమతి చేయదల్చిన వారూ. లోగడే ఎగుమతిచేసినవారూ పూర్తి వివరాలకోసం తమ ఫ్యాక్టరీ ప్రాంతంలోని కేంద్ర ఎక్సైజుకలెక్టరు కార్యాలయానికి వాని చెలు సుకోవచ్చును.

ఎత్తయిన ప్రాంతాలలో గుండెపై వాతావరణ ప్రభావం

సైనిక వైద్యశాఖ అధికారుల పరిశీలన

న్యూఢిల్లీ, డిసెం 23

1400 అడుగుల ఎత్తున ఉన్న ప్రాంతాలలో దాదాపు రెండు సంవత్సరాలుగా ఉంటూ వచ్చిన 25 గురు సైనికుల ఆరోగ్య పరిస్థితిపై సైనిక వైద్యశాఖ అధికారులు పరిశీలన పూర్తి [illegible] సంధర్భంలో మనిషి గుండెపై అక్కడి వాతావరణ ప్రభావం ఎలా ఉంటుందో పరిశీలించేందుకుగాను సైనిక ప్రధాన కార్యాలయం ప్రోత్సాహంతో ఈ పరిశీలన ప్రారంభించబడింది. మచ్చుకు ఒక ఇరవై అయిదు గురు సైనికుల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి ఎత్తయిన ప్రాంతాలలో నివసించడంమూలముగా గుండెపైఅక్కడి వాతావరణ ప్రభావం ఏమీ ఉండదని సైనిక వైద్యశాఖఅధికారులు చెప్పి చెప్పారు.

1400 అడుగుల ఎత్తున ఉన్న ప్రాంతంలో రెండు సంవత్సరాలుగా ఉంటూ వచ్చిన సైనికుల ఆరోగ్య పరిస్థితి పరీక్షించి అటుతర్వాత వారిని ఢిల్లీకి తీసుకొని వచ్చి మరింత కాలం తర్వాత వారిని మళ్ళీ పరీక్షించడం జరిగింది. ఈ పరీక్షల మూలముగా ఎత్తయిన ప్రాంతాలలో నివసించడం మూలముగా గుండెపై అక్కడి వాతావరణ ప్రభావం ఏమీ లేదని ధృవపడింది.

చిక్కడిపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి సన్నిధిలో శోభకృత్ సంవత్సరపుష్యశు-11-గురువారం26వ తేదీ మొదలు పుష్య-శుద్ధ-15-సోమవారం వరకు అధ్యయన ఉత్సవము పుష్య-శుద్ధ-11-గురువారంనాడు వైకుంఠ ఏకాదశి ఉ॥ గం॥ 6కు విశ్వరూప దర్శనము. పుష్య-శుద్ధ-15- సోమవారం 30వ తేదీ రాత్రి-గం-10కు పరమపద ఉత్సవము జరుగగలవు.

భారత రాజధానిలో రిపబ్లిక్ దినోత్సవ కార్యక్రమం

న్యూఢిల్లీ, డిసెం 23

1964 జనవరి 26 వ తేదీన భారత రాజధానిలో నిర్వహించనున్నరిపబ్లిక్ దినోత్సవ కార్యక్రమం వివరాలుఇవి:-

రాష్ట్రపతి అన్ని లాంఛనాలతో రాజపథానికు ఊరేగుగా వెళ్ళి, అక్కడ సైనిక వందనాన్ని స్వీకరిస్తారు. వివిధ దళాల ప్రతినిధులూ, పోలీసు, ప్రాంతీయ సైన్యం. రక్షణ భద్రతా దళం. రైల్వే రక్షణ దళం సెయింట్ జాన్ అంబులెన్సు దళ, జాతీయ సైనిక విద్యార్థిదళం, సహాయ సైనికవిద్యార్థి దళాల ప్రతినిధులూ ఆ సైనిక వందనంలో పాల్గొంటారు. రాష్ట్రప్రభుత్వాలు పంపిన ప్రతిదళ ఊరేగింపూ, పాఠశాలలబాలలఊరేగింపులుంటాయి. ప్రభుత్వ భవనాలకు విద్యుద్దీపాలంకరణగాని, బాణాసంచా కాల్పులుగాని వుండవు. రాష్ట్రపతి భవనంలో పరిమిత సంఖ్యలో స్వాగతసభ మాత్రము వుంటుంది.

ఎర్రకోటలో జనవరి 23 వ తేదీన హిందీ కవి సమ్మేళనం, 24 వ తేదీన ఉర్దూ ముషాయిరా వుంటాయి. వాటికి టిక్కెట్లు వున్నాయి. జనవరి 25 వ తేదీన ఆకాశవాణి అఖిలభారత కవి సభను ఏర్పాటు చేస్తున్నది. జానపద, సంగీత కచ్చేరి, జాతి నిర్మాతల గేయాల కార్యక్రమం వుండవు. "బుతుశోభ" అన్న నృత్య కార్యక్రమం జాతీయ స్టేడియంలో జనవరి 27 సాయంత్రం 3 గంటలకూ, జనవరి 28 సాయంత్రం 6 గంటలకూ వుంటుంది. రేట్లు రూ॥ 7-50, రు. 3, 50 నయా, పైసలు. ప్రభుత్వ శలవు జనవరి 27 న వుంటుంది. జనవరి 29 న విజయ చౌక్‌లో త్రివిధ బలాల బ్యాండు దళం మంగళ పాడడంతో కార్యక్రమాలు పూర్తవుతాయి.

విద్యుచ్ఛక్తి సరఫరా

హైదరాబాదు, డిసెం 23

ఖమ్మంజిల్లా పాత ఎల్లందులో 30 ఇండ్లకు, 18 వీధి దీపాలకు రూ. 14,540ల వ్యయంతో విద్యుచ్ఛక్తి సరఫరా చేయడానికి సంబంధించిన ప్రతిపాదనను విద్యుచ్ఛక్తి బోర్డు చీఫ్ ఇంజనీరు ఆమోదించారు.

(మొదటి పేజీ తరువాయి)

లో తెక్కకు రానట్టి సర్క్యులేషన్‌లో ఉన్న డబ్బు ఎంతో ప్రభుత్వం గ్రహించడానికి వీలవుతుందని భగత్ సూచించారు. స్వతంత్రపార్టీసభ్యుడు దయాభాయి పటేల్ ఈ బిల్లుద్వారా ప్రభుత్వం విస్తృతత్వ అధికారాలు తీసుకొని కమ్యూనిస్టు నియంతృత్వ పరిపాలనవైపు ప్రభుత్వం పురోగమిస్తున్నదని విమర్శించాడు. భూపేశ్ గుప్త-కాం-ఆర్.ఎస్. ఖండేకర్ -పి.ఎస్.పి-కొందరు కాంగ్రెసు ఎం.పీలు బ్యాంకుల జాతీయీకరణను కోరారు. మరికొందరు కాంగ్రెసు ఎం పీలు బ్యాంకుల జాతీయీకరణకు వ్యతిరేకంగా వాదించారు. అధిక సంఖ్యాకులు ఈ బిల్లును ఆమోదించారు.

డి. డి. టి. ఉత్పత్తి పెరుగుదల

న్యూఢిల్లీ, డిసెం 23

అల్వాయ్‌లో క్రిమి సంహారక ఔషధాలను తయారు చేసే హిందుస్తాన్ ఇన్‌సెక్టిసైడ్స్ లిమిటెడ్ ఫ్యాక్టరీలో నవంబరునెలలో 128.70టన్నుల డి. డి. టి. తయారైంది. అంటే 112 టన్నులు ఉత్పత్తి చేయాలని పెట్టుకున్న లక్ష్యం కన్నా యిది 16.70 టన్నులు అధికం అన్నమాట.

ఈ ఫ్యాక్టరీ యేర్పాటైన దగ్గర నుంచి నీనిలో ఏ నెలలోనూ యింత ఎక్కువ ఉత్పత్తి జరగలేదు.

CORRECTION

IN THE HIGH COURT OF JUDICATURE;
ANDHRA PRADESH, HYDERABAD.

(Ordinary Original Civil Jurisdiction)
Company Petition No. 5 of 1961.
(In the matter of the Companies Act, 1956)
AND
In the Matter of the Hyderabad Oil & Paint Company Ltd.
The Hyderabad Oil & Paint Co. Ltd., Hyderabad... ... ...Petitioner.

In the notice published on 15-12-63 the date of hearing may be read as 10-1-1964 instead of 3-1-1964.

Secunderabad
D. 23rd Dec. '63 } (*V. S. Ashoka*) Advocate for the Company

మాజీ ఐ.ఎన్.ఏ. ఉద్యోగులు

వారి సౌకర్యార్థం మరికొంత ధనం మంజూరు

న్యూఢిల్లీ, డిసెం 23

భారత జాతీయ సైన్యంలో [ఐ.ఎన్.ఏ.] ప్రవేశించి, "క్లాస్" లేదా "గ్రే" అన్న వర్గాలక్రిందకు వర్గీకరించబడటంచేత ఆ తర్వాత సర్వీస్ నుంచి విడుదల చేయబడిన భారతసేనాఉద్యోగుల సౌకర్యార్థం భారత ప్రభుత్వము మరో రూ. 30 లక్షలు మంజూరు చేసింది. ఆఫీసర్లకు రూ .1.500/ జె.సి.ఒ.లకు రూ. 500/ ఎన్.సి.ఒ.లకు రూ. 220/, అదర్ రాంకులవారికి రూ. 160/, ఎన్.సి.లకు(ఇ) రు.120/ ఈడబ్బునుంచి యిస్తారు.

శత్రువునుంచి విడుదలచేసినపిమ్మట సర్వీసులో వుంచటం జరిగి, ఆ తర్వాత సర్వీసునుంచి రిలైజైన వారికి మాత్రం ఈ సౌకర్యం లభించదు.

భారతీయ పౌరులకూ. లేదా వారి వితంతువులకూ, లేదా వారి మైనరు పిల్లలకూ మాత్రమే ఈడబ్బు ఇస్తారు. వారసులకు మాత్రం యివ్వరు.

ఆఫీసర్లు పూనాలోని కంట్రోలరు ఆఫ్ డిఫెన్స్ ఎకౌంట్సు -ఆఫీసర్లు-కు, యితరులు తమ రికార్డు ఆఫీసులకు తమ క్లెయిములను పంపాలి. ఈక్లెయిముతోగూడా సైన్యం నుంచి విడుదల చేసేటప్పుడు యిచ్చిన విడుదల పత్రం -డిశ్చార్జి సర్టిఫికెట్- అసలు ప్రతిని జతపరచాలి. రికార్డు ఆఫీసు పేరు తెలియకపోతే, ఎ.జి ప్రాంచ్/ఎ.ఎస్ 3"-బి-, సేన కేంద్ర కార్యాలయం, న్యూఢిల్లీకి ఆ క్లెయిమును పంపాలి. [illegible] క్లెయిములను సమ్మతించరు.

వితంతువులు, మైనర్ పిల్లల క్లెయిములతో డిశ్చార్జి సర్టిఫికెట్‌ను మాత్రమేగాక వారు ఫలానా వారు అని ఋజువు చేసేందుకు తగిన అధికారి నుంచి సర్టిఫికెట్‌ను గూడా జతపరచాలి.

విద్యార్థిదశనుండే కళోపాసన: అక్కినేని-జగ్గయ్యల హితవు

(గోలకొండ పత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెం 23

ఒక నిర్దిష్టమయిన పంథాలో విద్యార్థి జీవితానికి సర్వతోముఖమైన వికాసం కల్గడానికీ, మానసికారోగ్యానికీ కళలు అత్యంత ప్రధానమయినవనీ సినీనటుడు శ్రీ కొంగర జగ్గయ్య నిన్న సాయంత్రం అంతర్‌కళాశాలల సాంస్కృతికోత్సవంలో అభిభాషించారు.

సేవన్ స్టార్సు సిండికేట్ వారు గతవారంలో నిర్వహించిన సాంస్కృతికోత్సవాల బహుమతి ప్రధానోత్సవ సందర్భంగా సరోజినీదేవీ హాలులో యేర్పాటుచేసిన సభకు సినీనటులు అక్కినేని నాగేశ్వరరావు,కొంగర జగ్గయ్య నటీమణులు షావుకారు జానకి, కృష్ణకుమారి, సూర్యకాంతం, గీతాంజలి, దర్శక నిర్మాతలు శ్రీ ఆదుర్తిసుబ్బారావు, దుక్కిపాటి మధుసూదనరావు వచ్చారు.

విద్యార్థులకు చదువుతోటే నాటకాలే మంచివనీ చెప్పుతూ, వ్యక్తికి ఆహారావశ్యకత ఎంతో మనస్సుకూ కళలూ అంతేననీ శ్రీ జగ్గయ్య అన్నారు. విద్యార్థిదశలోనే పరితిలో తిర్చిదిద్దితే భవిష్యత్తుకు అదే రాచబాట కాగలదని చెప్పారు.

కళలనుంచి ముఖ్యోద్దేశ్యాన్ని వివరిస్తూ సహజత్వానికి కళలకూ గల వ్యత్యాసాన్ని తెలియజేశారుజగ్గయ్య కళను నిర్వచిస్తూ, మామూలు మనిషిని [illegible] కొత్తదృక్పథం పెంచి మనల్ని కొత్తయుగానికి తీసుకవెళ్ళేదే కళఅనీ శ్రీ జగ్గయ్య అభిభాషించారు.

ఈ బహుమతి ప్రదానోత్సవానికి శ్రీ అక్కినేని నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. సెవన్ స్టార్సు సిండికేట్ అధ్యక్షులు శ్రీ శాండిల్య స్వాగతము చెప్పుతూ తమ సంస్థ కృషిని తెలియజేశారు.

ఈ సిండికేట్ ప్రచురించిన "సావనీర్"ను సినీనటి జానకి ఆవిష్కరించారు. శ్రీమతి సూర్యకాంతం. జానకి కూడా మాట్లాడారు.

అనంతరం శ్రీ నాగేశ్వరరావు అధ్యక్షోపన్యాసం చేస్తూ మామూలుగా కళలు,కళాశాలలు, పాఠశాలల గురించే ఆవిర్భవిస్తాయనీ, తనకు ప్రప్రథమంగా లభించిన బహుమతి అత్యంత ప్రీతిపాత్రమయినదనీ, అమూల్యమయినదనీ, దాన్ని తిలకించినప్పుడల్లా ఉత్తేజితుడవుతానని పేర్కొన్నారు. లక్ష్మన్నరూపాయల విలువచేసే బహుమతులు ఇట్లోపడి ఉన్న ప్పటికీ మొదటి బహుమతి తనకు ఆనందాన్ని ఇస్తుందన్నారు. బహుమతులు బాధ్యతల్ని పెంచుతాయనీ, గర్వించకుండా ఇతోధిక బాధ్యతలు వుంటాయనీ అన్నారు.

కళను వృత్తిగా మార్చడం తప్పేమీ కాదు

కళను వృత్తిగా మార్చుకొన్నప్పుడు, డబ్బుకోసం విక్రయించబడుతుందనీ, అయితే అదులో తప్పేమీ లేదనీ, వృత్తికోసం, కళకోసం డబ్బు పుచ్చుకోవడంలో దోషమేమీలేదనీ శ్రీ అక్కినేని అన్నారు. కళలను వృత్తిగా స్వీకరించి అనుభూతులు పొందుతూనే ఉన్నామనీ పేర్కొన్నారు.

"చదువుకోవడం ఎంతముఖ్యమో, కళలూఅంతే. కళలు ఎంత ముఖ్యమో చదువుకోవడమూనూ అంతే" అనీ, రెండిటినీ తాము సమాన ప్రతిపత్తితో చూస్తామనీ ఆయనచెప్పారు. జీవితపు చదువు నేడు కావాలనీ, మానవబుద్ధి వికాసానికి కళలు చాలా ముఖ్యమనీ తాము భావిస్తున్నామన్నారు.

"చిన్న వయస్సులో కళలు ఉపాసించడంవల్లజీవితంలోసునిశితబుద్ధిపర్వడుతుంది. కళాత్మక హృదయంకానిది మానవహృదయమే కాదని పెద్దలు అంటారు. అదులో సత్యముందని తెలుసుకోగలుగుతున్నాము"అన్నారు అక్కినేని.

సేవన్‌స్టార్సు సిండికేట్ కార్యకర్తల కృషిని ఆయన అభినందించారు. నగరంలోని సాంస్కృతిక సంఘాలను తగువిధంగా ప్రోత్సహించాలనీ, హైదరాబాదులో తెలుగు కార్యక్రమాలు అందంగా ఉండవన్న మద రాసు వాళ్ళ అపోహను తొలగించడానికి ఇది కళా సంగమం కావాలని నాగేశ్వరరావు అన్నారు.

సినీనటి కృష్ణకుమారి వివిధ పోటీలలో విజేతలయిన వారికి బహుమతి ప్రదానం చేశారు.

శ్రీ జి. రామకృష్ణ వందన సమర్పణ కావించారు. బహుమతి పొందిన సాయంత్రం అంతర్‌కళాశాలవారి "వానవెలిసింది" మహిళా కళాశాల వారి మరోనాటిక "అశ్వఘోషుడు" ప్రదర్శించారు.

భారత రాష్ట్రపతి రాధాకృష్ణన్, కాంగ్రెసు అధ్యక్షులు శ్రీస జీవయ్య శుభసందేశాలు పంపారు.

అభిమానుల సందోహం ఉద్ధృతం కావడంవల్ల ఈ బహుమతి ప్రదానోత్సవం 3 గంటలపాటు ఆలస్యంగా జరిగినది. సాయంత్రం 6 గంటల నుంచే సినీతారల అభిమానులు హాలుకు రాసాగారు. సాంఘీస్టూడియోస్‌లో తారలు ఆరుగంటలకే సిద్ధంగా ఉండగా, నిర్వాహకులు రెండు గంటలు ఆలస్యం చేసి [జన సందోహం వల్ల] హాలుకు విలిపించారు. రిజర్వు పోలీసును పిలిపించ వలసినంతటి సినీతారల అభిమానులకు పట్టింది.

కళాప్రియుల్ని మైమర్పించిన రీతాదేవి నృత్యం

హైదరాబాద్, డిసెంబరు 23

విశ్వకవిరవీంద్రుని మునిమనుమరాలైన రీతాదేవి, కళా సంస్కృతులతో విలసిల్లిన సత్సాంప్రదాయంగల సుప్రసిద్ధ కుటుంబంలో జన్మించడంవల్లనేమి జన్మతః సిద్ధించిన కళాపాటవము వల్లనేమి, నిరంతరపరిశ్రమ, సహజప్రతిభా సమన్వితమైన లక్షణాలు కల్గి ఉండడం వల్లనేమి, నేటి సాయంత్రం రవీంద్ర భారతిలో సంగీత, సాహిత్య, నృత్య కళాప్రియుల సమక్షంలో కావించిన భరతనాట్యం, మణిపురి, కూచిపూడి, కథాకళినృత్యాలు మైమరిపజేశాయి.

రీతాదేవి వేసే ప్రతిఅడుగు నాట్యమే అపూర్వ కళా ప్రతిభ సుదీర్ఘతకమవుతుంది. ముఖ్యంగా భరతనాట్యప్రదర్శనలో ఆమెచూపిన పాటవమూ ప్రదర్శించడానికి ఆమె ప్రతిభకు ప్రతిబింబ తారాకణం.

ఎన్.సి.ఐ. విద్యాసంస్థ సహాయార్థం, విశ్వకళా ఇంప్రెసరియోస్ వారు యేర్పాటు చేసిన ఈప్రదర్శనకు కేంద్ర పెట్రోలియం శాఖామంత్రి ప్రొఫెసర్ హుమాయూన్ కబీరు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ పి. వి. జి. రాజు, ఆయన సతీమణి తదితర ప్రముఖులు విచ్చేయడంతో రవీంద్రభారతి శోభాయమానముగా, కన్నులపండుగా కాన్పించినది.

అల్లరులు,నవరసశ్లోక వరణం, సరిగ కొంగ, తిల్లన, వంటి భరత నాట్యాంశాలను, కూచిపూడి, కథాకళి నృత్యాలను రీతాదేవి ప్రదర్శించి కళాప్రియుల హృదయాలను చూరగొని, మహోన్నతమైన భావనాప్రపంచంలో విహరింపజేశారు.

జివాస్లకు ఊరగాయలూ, క్యాలెండర్లు

పంపాలని కేంద్ర పౌరమండలి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, డిసెం 23

ఇళ్ళలో తయారుచేసిన ఊరగాయలూ, రంగురంగుల బొమ్మలు గల క్యాలెండర్లూ మన జవాన్ల కోసం విరాళముగాపంపాలని కేంద్ర పౌరమండలి విజ్ఞప్తి చేసింది. మండలి అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధీ కిందటి సారి సరిహద్దు ప్రాంతాలనూ, సైనిక ఆస్పత్రులనూ సందర్శించినప్పుడు, రంగురంగు బొమ్మలుగల క్యాలెండర్లూ, ఊరగాయలూ పంపితే సైనికులకు సంతృప్తి, ఆనందం కలుగుతాయని సూచించడం జరిగింది. కాలెండర్లూ, ఊరగాయలూ పంపదల్చిన వారు ఈక్రింది చిరునామాకు పంపాలి: కేంద్ర పౌరమండలి, రాష్ట్రపతిభవన్, న్యూఢిల్లీ.

హైద్రాబాద్, ఆంధ్రప్రదేశ్ జుడికేచర్ హైకోర్టులో

ఒరిజినల్ జూరిడిక్షన్

1956 కంపెనీల చట్టం విషయంలోను మరియు హైద్రాబాద్ ఆస్‌బెస్టాస్ సిమెంట్ ప్రొడక్ట్స్ లిమిటెడ్, హైదరాబాద్ విషయంలోను.

హైద్రాబాద్ ఆస్‌బెస్టాస్ సిమెంట్ ప్రొడక్ట్స్ లిమిటెడ్, హైద్రాబాద్. పిటిషనర్.

పిటిషన్ విచారణ నోటీసు

రిగువ ప్రకారంగల తీర్మానముపైన పేర్కొనబడిన కంపెనీయొక్క 16వ వార్షిక సర్వసభ్య సమావేశం 27-6-1963న నిర్వహించబడిన కంపెనీ ప్రత్యేక తీర్మానం ద్వారా పై కంపెనీ అసోసియేషన్ మెమొరాండం [illegible] పై కంపెనీ ద్వారా కోర్టులో 12-12-1963న ఒక పిటిషన్ దాఖలు పరుచబడినదని ఇందుమూలమున తెలుపనైనది.

"కంపెనీ అసోసియేషన్ మెమొరాండం III (48) క్లాజు చివరన "లేక ఏ రాజకీయ లేక జాతీయావశ్యకత లేక విషయములు" పదముల చేర్చుచు కంపెనీ అసోసియేషన్ మెమొరాండం మార్చబడినదని తీర్మానించనైనది."

పైన పేర్కొనబడిన పిటిషన్‌ను 17-1-1964న కోర్టులో విచారణకు పంపబడి యున్నదనికూడా తెలుపనైనది. కంపెనీకి సంబంధించినట్టి డిబెంచర్ హోల్డర్, షాకీదారు, లేక సభ్యుడు, మరే యితర విధమైన సంబంధంకలిగి పైన పేర్కొనబడిన మార్పును వ్యతిరేకించుటకు నిశ్చయం కలిగినయెడల అట్టి వారు తమ ఉద్దేశ్యపు నోటీసును లేక అభ్యంతరముల వివరములను వ్రాత పూర్వకముగా దిగువ సంతకం చేసిన వారికి 15-1-1964 లోపు అందజేయుచు, విచారణ సమయంలో వ్యక్తిగతంగా కాని లేక అడ్వొకేట్ ద్వారాకాని హాజరుకావలెను.

ఎవరికయిన పై పిటీషను కాపీ కావలసిన యెడల అట్టి దానికి నిర్ణయించిన ఖరీదు చెల్లించేయెడల యివ్వబడును.

16-12-1963 తేదీన జారీచేయబడినది.

డి. నరసరాజు
అడ్వొకేట్ జనరల్, ఆంధ్రప్రదేశ్
మరియు ఎ. సుబ్బారావు
కంపెనీ తరపు అడ్వొకేట్స్.

సలీంమంజిల్
నెం. 6-2-979
హైదరాబాద్
హైదరాబాద్-4.

వేలం ప్రకటన

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, సికింద్రాబాద్ డివిజన్‌కు చెందిన చవక ధరల కిరాణ దుకాణములనుండి వైకొనబడిన సుమారు 18,500 సంఖ్యకు పైగాగల బియ్యం, గోధుమ, పంచదారలతో వచ్చిన ఖాళీ గోనె సంచులను సికింద్రాబాద్‌లోని నెం. 150 బ్రేబోరోడ్, సూరెపల్లి యందుగల కార్యాలయపు ఆవరణలో 1964 సం॥ జనవరి 8 తేదీ ఉ॥ 11-00 గంటలకు కుప్పలుగా బహిరంగ వేలములో అమ్మబడును.

1. అమెరికా బియ్యపు సంచులు	4,500	సంచులు సుమారు
2. అక్కుళ్ళు బియ్యపు సంచులు	2,200	,,
3. గోధుమ సంచులు	7,000	,,
4. పంచదార సంచులు	300	,,
5. అన్నిరకముల చిరిగిన సంచులు	5,500	,,

ఈ ఖాళీ సంచులు సికింద్రాబాదులోని సెంట్రల్ గోదాం, పంపిణీ నందు, పనిరోజులలో ఉ॥ 8-30 నుండి 1-00 గం. మరియు సా॥ 4-00 నుండి 6-30 గం మధ్యన తనిఖీ చేసుకోవచ్చును.

నిబంధనల కాపీలను సికింద్రాబాద్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ సికింద్రాబాద్ ఎదుటగల అసిస్టెంట్ అసెస్సర్ అండ్ కలెక్టర్, కార్యాలయంలో పొందవచ్చును. పైన పేర్కొనబడిన నిబంధనల ప్రకారం వేలం జరుగును.

పాట పాడదలచినవారు డిపాజిట్ రు. 500/- మున్సిపల్ ట్రెజరీలో 8-1-1964 మధ్యాహ్నం 12-00 గం. లోపు చెల్లించి అట్టి రసీదును వేలంలో పాల్గొనుటకు వేలం సమయమున చూపించవలెను.

కె. సత్యనారాయణ
అడిషనల్ కమిషనర్ తరపున
హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్,
సికింద్రాబాద్ డివిజన్.

నరేష్ సైగల్ సమర్పించు:

ప్యార్‌కా బంధన్

కథ, నిర్మాత, దర్శకుడు: నరేష్ సైగల్ | పాటలు: సాహిర్ | సంగీతం: రవి.

తా: రాజ్‌కుమార్, నిషి, నాజ్, కేవల్ కుమార్, ఇందిర, ధుమల్, జానీవాకర్.

లిబర్టీ — బషీర్‌బాగ్, హైదరాబాద్. | ప్రకాష్ — మంగళ్‌హాట్, హైదరాబాద్.

25-12-63 (బుధ) 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30.
26-12-63 నుండి ప్రతిరోజు 3 ఆటలు: 3-30, 6-30, 9-30.

—శ్రీ బాలాజీ పిక్చర్స్ విడుదల.

25-12-63 (బుధవారం) మ॥ 12-30కు గొప్ప విడుదల

సాహస కృత్యములు, నృత్యములు, సంగీతంతో వినోదాన్నిచ్చే ఉత్తమకథావస్తువు.

బాంబే పిక్చర్స్ వారి

* ఫౌలాద్ *

(పంగులో కొంత భాగము)

తా॥ దారాసింగ్, ముంతాజ్, మినూముంతాజ్, కింగ్‌కాంగ్.

దర్శకత్వం: మహమ్మద్ హుస్సేన్.

సంగీతం: జి. యస్. కొహిలి,

సమర్పణ:

నౌరంగ్- హైదరాబాద్ మనోహర్- సికింద్రాబాద్

ప్రకాశ్ పిక్చర్స్ రిలీజ్.

Edited Printed and Publishedby N. NarothamReddy M.A. for the GolkondaPublications Ltd at Golkonda Printing Press, Hyderabad A P.